స్వార్థ రాజకీయం కోసం జనం సొమ్ముతో జల్సాలా ఆటకట్టిస్తాం 2

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

అతిథితులకు బోకేలను ఇవ్వ వద్దు - పేద రైతులను రక్షించుకుందాం... 3

సూర్యాపేట | శుక్రవారం | 21-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 117 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# సింగరేణిని కాపాడుకుంటాం

- అవసరమైతే ప్రధానిని కలుస్తాం
- వేలదిమంది కొంగుబంగారం సింగరేణి
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం,జూన్20( నిజం చెపుతాం న్యూస్ )

సింగరేణిని కాపాడుకునేందుకు ప్రధానిని కలుస్తామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విపక్షనేతలను కలుపుకుని వెళ్లి కలసి పరిస్థితిని వవరిస్తామని అన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి..ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలంమొదలు పెడుతుందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో వేలం జరగబోతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి.

మిగతా 2వ పేజిలో..



# నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం

- లీకు ఆరోపణలు వస్తున్నా చర్యలు లేవా
- మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ రాహుల్

న్యూఢిల్లీ,జూన్20( నిజం చెపుతాం న్యూస్ )

నీట్ పరీక్షలో అక్రమాలు, యుజిసి-నెట్ రద్దుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మానసికంగా కుప్పకూలిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ తరహా ప్రభుత్వాన్ని నడపడానికి అష్టకష్టాలు పడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. గురువారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ విద్యా సంస్థలను కబ్జా చేయడమే పేపర్ లీకులకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఆ పరిస్థితి మారనంత వరకు ప్రశ్నా పత్రాల లీకులు ఆగబోవని ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మోడీ మౌలిక భావనను ప్రతిపక్షాలు ధ్వంసం చేశాయని, వినమ్రంగా ఉండే అటల్ బిహారీ వాజ్‌పేయి లేదా మన్మోహన్ సింగ్ వంటి ప్రధాని ఉండి ఉంటే ప్రభుత్వం మనుగడ సాగించి ఉండేదని రాహుల్ చెప్పారు. ఆసక్తికరమైన రోజులు ముందున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.పార్లమెంట్‌లో తన స్పీకర్ ఉండాలన్న తాపత్రయమే తప్ప నీట్ పరీక్ష కారణంగా వేదనను అనుభవిస్తున్న లక్షలాది మంది వ్యార్థుల గురించి ప్రధాని మోడీకి ఇప్పుడు పట్టదని రాహుల్ విమర్శించారు.

మిగతా 2వ పేజిలో..

# ఎపి అంటేనే పోలవరం..అమరావతి

- ఈ రెండో రాష్టానికి జీవనాడి
- అమరావతి నిర్మాణం కోసం ఇక ప్రత్యేక శ్రద్ధ
- రైతుల త్యాగం మరువలేనిదని వెల్లడి
- అమరావతిలో పర్యటించిన సిఎం చంద్రబాబు



అమరావతి,జూన్20మె( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ రెండూ జీవనాడి అని అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు.

మిగతా 2వ పేజిలో..

# వందేభారత్ భోజనంలో బొద్దింక

**సోషల్ మీడియా వైరల్‌తో రైల్వే శాఖ క్షమాపణలు**

న్యూఢిల్లీ,జూన్20(( నిజం చెపుతాం న్యూస్ )

:ఐస్‌క్రీమ్‌లో ఇయర్‌విగ్‌లు, చిప్స్‌లో కప్పులు, ÷÷-లట్ ఫుడ్‌లో బ్లేడ్‌లు కనిపించిన తర్వాత ఇప్పుడు ట్రైన్ ఫుడ్‌లో బొద్దింక దొరికిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ కేసు భారతీయ రైల్వేల ప్రీమియం రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో చోటు చేసుకుంది. అత్యాధునిక 'వందేభారత్' రైళ్లల్లోనూ ప్రయాణికులు ఇలాంటివి అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొన్నటికి మొన్న వందేభారత్ లో భారీ రద్దీకి సంబందించిన వీడియో వైరల్ కాగా, తాజాగా రైల్లో సర్వ్ చేసిన ఆహారంలో బొద్దింక కనిపించటం కలకలం రేపింది. వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా వైరల్‌గా మారింది. వందే భారత్ రైలు ఆహారంలో బొద్దింక కనిపించిందని ఫిర్యాదు చేయడంతో, ఐఆర్‌సిటి క్షమాపణలు చెప్పింది. సర్వీస్ ప్రొవైడర్‌పై జరిమానా విధించాలని తెలిపింది. భోపాల్ నుండి ఆగ్రా వెళ్తున్న రైలులో ఎఖీఅ÷ుఅ ఇచ్చిన ఆహారంలో బొద్దింకలు కనిపించాయని ఒక జంట ఆరోపించింది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో తన బంధువులకు ఇచ్చిన ఆహారంలో బొద్దింకలు కనిపించాయని సోషల్

మిగతా 2వ పేజిలో..

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

- మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కందుల దుర్గేశ్

# చెంచు మహిళపై కౌలురైతు దాడి

- గృహంలో నిర్బంధించి చిత్రహింసలు
- అలస్యంగా వెలుగు చూసిన ఘటన
- కఠిన చర్యలు తీసుకోవాలిన మంత్రి జూపల్లి ఆదేశం

కొల్లాపూర్,జూన్20( నిజం చెపుతాం న్యూస్ )

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతపల్లిలో దారుణం జరిగింది. ఓ చెంచు మహిళపై ఇద్దరు విచణారహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఈశ్వరమ్మ, ఆమె భర్త ఈదన్న వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన వెంకటేశ్ కౌలుకు తీసుకున్నాడు. ఆ పొలంలోనే వారిద్దరు కూలీ పని చేయిస్తున్నారు. ఇటీవల భార్యాభర్తలు గొడవపడటంతో ఈశ్వరమ్మ తన తల్లిగారి ఊరు చుక్కాయపల్లికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వెంకటేశ్.. తల్లిగారి ఇంటి నుంచి ఈశ్వరమ్మను మొలచింతపల్లి గ్రామానికి తీసుకొచ్చి తన ఇంట్లో బంధించాడు. తన భార్య శివమ్మ, బాధితురాలి బంధువు లక్ష్మమ్మ భర్త లింగస్వామితో కలిసి వెంకటేశ్ ఆమెపై దాడి చేశాడు.పది రోజుల కిందట ఈ దాడి జరగగా శరీరంపై కాల్చిన గాయాలున్నాయి. అప్పటి నుంచి ఆమెను ఇంట్లోనే ఉంచి గ్రామంలోని ఓ ఆర్ఎంపీతో వైద్యం అందించారు. అయితే విషయం తెలుసుకున్న ఈదన్న.. గ్రామస్థులతో కలిసి ఈదమ్మను పంపించమని కోరగా వెంకటేశ్

మిగతా 2వ పేజిలో..

# రీల్స్ చేసే మోజులో ప్రాణాలే తీసుకున్నాడు

**వరంగల్‌లో యువకుడి ప్రయత్నం విషాదాంతం**

వరంగల్,జూన్20( నిజం చెపుతాం న్యూస్ )

యువత ఎంతగా దిగజారిపోతున్నారంటే.. సోషల్ మీడియా, రీల్స్, ఫేమస్ అవ్వాలని ఆరటపడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. లైక్ లు, షేర్ల కోసం లైఫ్ ను పనంగా పెడుతున్నారు. రీల్స్ పిచ్చిలో స్టంట్లు చేస్తున్నారు. తాజాగా రీల్స్ చేస్తూ ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన వరంగల్ జిల్లాలో వెలుగుచూసింది. వరంగల్ జిల్లాకు చెందిన అజయ్ (23) చనిపోయినట్లు నటిస్తూ రీల్స్ చేయాలని చూసి నిజంగానే చనిపోయాడు. ఉరివేసుకున్నట్లు రీల్ చేద్దామనుకున్న అజయ్.. మెడకు ఉరితాడు బిగించుకొని ఉన్నాడు. అదే సమయంలో ఫోన్ రింగ్ అవ్వడంతో కంగారులో కదిలాడు. తాడు గొంతుకు ఉచ్చు బిగుసుకొని చనిపోయాడు. దీంతో ఊపిరాడక అజయ్ అనే 23 ఏళ్ల యువకుడు అక్కడికి అక్కడే ప్రాణాలు కోల్పోయాడు. నర్సంపేటలోని తన చిన్నక్క ఇంట్లో జరిగిందీ ఘటన. అజయ్ మృతిపై అనుమానం ఉందంటూ పోలీసులకు మృతుడి తల్లి దేవమ్మ ఫిర్యాదు చేసింది. దీనిపై ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా బోనాల జాతర నిర్వహణ

**అధికారులతో సమిక్షించిన మంత్రి పొన్నం**




హైదరాబాద్,జూన్20(( నిజం చెపుతాం న్యూస్ )

ఈ ఏడాది ఘనంగా నెల రోజులపాటు బోనాల పండుగను నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆషాఢ మాసం బోనాలపై హైదరాబాద్ కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. పండగ సమిపిస్తున్న నేపథ్యంలో వివిధ డిపా÷-టం÷-మెంట్ చేయాల్సిన ఏర్పాటు ,హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న గుడిలకి విద్యుత్ అలంకరణ ,భక్తులకు తాగు ఏర్పాట్లు ,విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడడం ,దేవాలయాల వద్ద భద్రత ,పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. హైదరాబాద్ పరిధిలో 2 వేల 400కు పైగా దేవాలయాలున్నాయని.. బోనాల సందర్భంగా ఆలయాలకు ఇచ్చే నిధులు పెంచుతామని ఈ సందర్భంగా తెలిపారు. 28 ప్రముఖ ఆలయాలకు ప్రజాప్రతినిధులే పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి వెల్లడించారు.

# నిరుద్యోగ యువత ఆందోళన

**నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ ధర్నా**

మిగతా 2వ పేజిలో..

# రైతులకు దాన్యం బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి....సిపిఎం

మిగతా 5వ పేజిలో..

## ఘనంగా జరిగిన రెవెన్యూ డే వేడుకలు



ధర్మవరం జూన్ 20 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వరరావు పిలుపుమేరకు, శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ డేను ఘనంగా రెవెన్యూ ఉద్యోగులు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో ఎం. వెంకట శివరామిరెడ్డి హాజరై పలు రెవెన్యూ సేవలను వారు కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ 20/6/1786 వ సంవత్సరములో రెవెన్యూ డిపార్ట్మెంట్ అని నామకరణం చేసి గుర్తించబడిదని తెలిపారు. రెవెన్యూ విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఎంతో బాధ్యతాయుతంగా పని చేయడం అలవాటు చేసుకోవాలని వారు తెలిపారు. 238 ఏళ్ల తర్వాత ఏపీలో రెవెన్యూ డే ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ డే రోజున పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను తప్పనిసరిగా సన్మానించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. దేశానికి స్వాతంత్రం రాకముందు ఈస్ట్ ఇండియా పాలకులు 1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుతో ఆంధ్ర బోర్డ్ ఆఫ్ రెవెన్యూ 1953లో ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు. అనంతరం రిటైర్డ్ తాసిల్దార్ వెంకటేశులును ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, ఆర్ డి ఓ కార్యాలయ, ధర్మారం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తాసిల్దార్లు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల పుణ్యక్షేత్రం బయలుదేరిన జనసైనికులు

వినుకొండ జూన్ 20(నిజం చెపుతాం) తమ నాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ అత్యధిక మెజార్టీతో గెలిచి ఏపీ ఉప ముఖ్యమంత్రి అయిన సందర్భంగా, వినుకొండ నియోజకవర్గంలో జీవి ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా మొక్కు తీర్చడానికి శ్రీశైల పుణ్యక్షేత్రంకు గురువారం జన సైనికులతో బయలుదేరి వెళ్లారు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కొంజేటి నాగ శ్రీను. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ని మెరుగైన పరిపాలనతో చక్కదిద్దే సత్తా ఆయనకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రంలో సుస్థిరమైన పరిపాలన ప్రజలకు అందుతుందని రాష్ట్రం అభివృద్ధి లో దూసుకుపోవాలని శ్రీశైల మల్లిఖార్జున స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## స్వార్థ రాజకీయం కోసం జనం సొమ్ముతో జల్సాలా ఆటకట్టిస్తాం

- వ్యవస్థల్లో చొరబడ్డ వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాలి
- వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు
- రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన జీవీ ఆంజనేయులు



వినుకొండ జూన్ 20 (నిజం చెపుతాం) రాష్ట్ర సచివాలయ స్థాయి నుంచి గ్రామ,వార్డు సచివాలయాల వరకు ప్రభుత్వ వ్యవస్థల్లో తిష్ట వేసిన వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కన్సల్టెంట్‌లు, సలహాదారులు, ప్రత్యేక ఉద్యోగుల పేరిట ఎక్కడ బడితే అక్కడ చొరబడినవారంత ఇంతకాలం ప్రజాధనాన్ని పప్పుబెల్లాల్లా పంచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారాయన. తన స్వార్థ రాజకీయం కోసం జనం సొమ్ముతో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన ఈ జల్సాలన్నీ పూర్తిస్థాయిలో బయట పెడితే అతడిని ఆ జనమే చీకొట్టడం ఖాయమన్నారు జీవీ. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ గురువారం సచివాలయంలో పలువురు మంత్రులను జీవీ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి శుభారంభానికి సూచికగా మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సొంత పార్టీ, సొంత ఛానెల్ కోసం పనిచేయించుకుంటూ ప్రభుత్వం నుంచి జీతం పొందేలా దొడ్డి దారిలో నియమించుకున్న ఒక్కొక్కరికీ నెలకు లక్ష, 2 లక్షలు, 3 లక్షల వరకు కూడా జీత భత్యాలు చెల్లించారని అదంతా ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు. తాడేపల్లి, రుషికొండ ప్యాలెస్ ల పేరిట సోకుల కోసం జగన్ చేసిన వందల కోట్ల రూపాయల ఖర్చుకు ఇవి అదనం అన్నారు జీవీ. జగన్ తో పాటు చివరకు వైకాపా ముఖ్యనేతల ప్రైవేటు సిబ్బందికి కూడా ప్రభుత్వ ఖజనా నుంచే డబ్బులు చెల్లించిన తీరు అత్యంత దుర్మార్గమన్నారు. తవ్వుతున్నకొద్దీ వెలుగుచూస్తున్న ఈ బాగోతాలపై అతిత్వరలోనే ప్రజల ముందు పూర్తి వివరాలు ఉంచుతామని, తర్వాత ఈ వైకాపా, దాని అధినేతను ఏం చేయాలో ప్రజలే నిర్ణయిస్తారన్నారు జీవీ ఆంజనేయులు.

# సింగరేణిని కాపాడుకుంటాం

➢ మొదటి పేజి తరువాయి

దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026 కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్రలా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇకపోతే తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం.రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# చెంచు మహిళపై కౌలురైతు దాడి

➢ మొదటి పేజి తరువాయి

బెదిరింపులకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వెళ్లి బాధితురాలిని ఇంటికి తీసుకొని రాగా దాష్టికం బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న నేషనల్ ఆదివాసి లిబర్టీ కౌన్సిల్ సంస్థ (ఎన్ఏఎస్‌సీ) సభ్యులు బుధవారం ఆమె ఇంటికి వెళ్లగా జరిగిన విషయం వారికి చెప్పింది. దీంతో వారు ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ ఆదేశాలతో ఎస్ఐ రిషికేశ్, జిల్లా సఖి కేంద్రం నుంచి సరిత, అనిత గ్రామానికి వెళ్లి విచారించారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం కొల్లాపూర్ దవాఖానకు తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం నాగర్‌కర్నూల్ జనరల్ హాస్పిటల్‌కు తరలించినట్లు సఖి సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా స్పందించారు.

బాధిత మహిళలకు అండగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీకి ఫోన్ చేసి కేసు పురోగతిని తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.

# నీట్ అవతవకలపై మోడీ నోరు మెదపరేం

➢ మొదటి పేజి తరువాయి

ప్రతిపక్షాలు కొట్టిన దెబ్బతకు కుదేలైపోవడం వల్లే ప్రధాని మోడీ మౌనాన్ని ఆశ్రయించారని, ప్రస్తుతం ఆయన అజెండా స్పీకర్ ఎంపిక మాత్రమేనని రాహుల్ ఎద్దేవా చేశారు. నీట్ గురించి ఆయనకు ఏమీ పట్టదని రాహుల్ చెప్పారు. స్పీకర్ పదవి తన పార్టీకే దక్కాలని, తన ప్రభుత్వం గ్టటెక్కాలని మాత్రమే మోడీ ఇప్పుడు ఆలోచిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ దృష్టిలో ప్రభుత్వాన్ని నడిపించడమంటే ప్రజలను భయపెట్టి వారి నోళ్లు మూయించడమని, ఇప్పుడు మోడీని చూసి ప్రజలు భయపడే పరిస్థితి లేదని రాహుల్ చెప్పారు. ఉక్రెయిన్?రష్యా యుద్ధాన్ని, ఇజ్రాయెల్? గాజా యుద్ధాన్ని ప్రధాని మోడీ ఆపారని చెప్పుకునే వారు. అయితే ఆయనకు(మోడీకి) పరీక్ష పత్రాల లీకులను ఆపడం సాధ్యం కాదా లేక ఆపడం ఇష్టం లేదా అంటూ రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన భారత్ జోడో న్యాయ యాత్ర సందర్భంగా పేపర్ లీకుల గురించి వేలాది మంది ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. వ్యాపం కుంభకోణాన్ని దేశమంతటా విస్తరించాలన్న ఆలోచన ఉన్నట్లు కనపడుతోందని బిజెపిని ఉద్దేశించి రాహుల్ ఆరోపించారు. ఏ విషయంపైన ఏకపక్ష నిర్ణయం జరగకూడదని, ఒక ప్రశ్నాపత్రానికి వర్తించే నిబంధన అన్నిటికీ వర్తించాలని ఆయన చెప్పారు. పరీక్షా పత్రాల లీకుల అంశాన్ని ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తు తాయని, తగిన చర్యలు తీసుకుని ఉన్నత ప్రమాణాలను నిలబెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాయని ఆయన తెలిపారు.

# వందేభారత్ భోజనంలో బొద్దింక

➢ మొదటి పేజి తరువాయి

నెట్‌వర్కింగ్ సైట్ చీలోని వినియోగదారు ఫిర్యాదు చేశారు. అతను తన ఫిర్యాదులో ఇలా వ్రాశాడు, '18-06-24 న, మా మామ, అత్తమ్మ భోపాల్ నుండి ఆగ్రాకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్నారు. వారికి ఎఖీఅ÷ఉ ఇచ్చిన ఆహారంలో బొద్దింక కనిపించింది. దయచేసి విక్రేతపై కఠిన చర్యలు తీసుకోండి. ఇకపై ఇలా జరగకుండా చూసుకోండి. అతను తన పోస్ట్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే మంత్రిత్వ శాఖను కూడా ట్యాగ్ చేశాడు.

## నిరుద్యోగ యువత ఆందోళన

## నోటిఫికేషన్లు ఇవ్వాలంటూ ధర్నా

హైదరాబాద్,జూన్20 రాష్ట్రంలోని నిరుద్యోగులు ధర్నాల బాట పట్టారు. గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 పిలవాలని, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఇందిరా పార్కు వద్ద చేపట్టిన ఈ ధర్నాకు పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు.

గ్రూప్-2లో 2 వేల పోస్టులు, గ్రూప్ -3లో 3 వేల పోస్టులకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రూప్-2, 3 రాతపరీక్షలను డిసెంబర్ వరకు వాయిదా వేయాలన్నారు. ఇక జీవో 46ను రద్దు చేయాలన్నారు. ధర్నాకు హాజరైన అభ్యర్థులు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను నెరవేరుస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీలు బల్మూర్ వెంకట్, చింతపండు నవీన్ కుమార్ ఇద్దరు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీలు అయ్యాక నిరుద్యోగుల బాధలను పట్టించుకోవడం లేదని వాపోయారు. నిరుద్యోగుల సమస్యలపై వారిద్దరూ స్పందించడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వంత పాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

**సినిమా షూటింగ్‌లకు అనుకూలంగా కోనసీమ**

**స్టూడియోల నిర్మాణాలకు నిర్మాతలు ముందుకు రావాలి**

**పర్యాటక రంగాన్ని విస్మరించిన గత వైసిపి ప్రభుత్వం**

**మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కందుల దుర్గేశ్**

అమరావతి,జూన్20 నిజం చెపుతాం న్యూస్ )

: అద్భుతమైన ప్రకృతి వనరులు ఉన్న రాష్ట్రం ఏపీ అని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అధికార యంత్రాంగంతో కలిసి రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పర్యాటకశాఖ మంత్రిగా సచివాలయం రెండో బ్లాక్‌లో కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. అదృష్టవశాత్తూ రాష్ట్ర ప్రజానీకం వైకాపాకి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని నిధులు సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. కోనసీమ సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సినిమా షూటింగ్‌లు జరిగాయని, రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సినిమా షూటింగ్‌లు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు రావాలని నిర్మాతలకు ఆహ్వానం పలికారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. మన రాష్ట్రం సినిమాటోగ్రఫీకి అనేక విధాలుగా తోడ్పడిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కోనసీమ , కృష్ణా పర్యాటక ప్రాంతాల్లో అనేక షూటింగులు జరిగాయని.. గత పాలకులకు చిత్తశుద్ధి ఉంటే కేరళ నుంచి కోనసీమను అభివృద్ధి చేసేవాళ్లని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేసి సినిమా షూటింగ్‌లకు ఉపయోగించుకుంటామన్నారు. నిర్మాతలకు ఆహ్వానం పలుకుతున్నామని? ఏపీలో స్టూడియోలు నిర్మాణం చేయటానికి ముందుకు రావాలని మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానించారు. రెండు కోట్ల 31 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న బోట్ షికార్ ఫైల్‌పై మొదటి సంతకం పెట్టానని మంత్రి చెప్పారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. పర్యాటక ప్రాంతాలుగా విరజిల్లాల్సిన ప్రాంతాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిందని ఆయన విమర్శించారు. భవిష్యత్‌లో పర్యాటక, సాంస్కృతిక విధానాలను సరైన రీతిలో ముందుకు తీసుకువెళ్లి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు ఉంటాయన్నారు. పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని నిధులు సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. రిషికొండలో జగన్ నిర్మించిన ప్యాలెస్ కి బదులు పేదవాళ్ల కోసం ఓ హాస్పిటల్ నిర్మిస్తే రాష్ట్ర ప్రజలకు ఉపయోగంగా ఉండేదన్నారు. మా ప్రభుత్వంలో కక్ష సాధింపు ఉండదు గాని, చేసిన తప్పుకు చర్యలు, శిక్షలు మాత్రం ఉంటాయని మంత్రి పేర్కొన్నారు, లేకపోతే తప్పులు చేయటం అలవాటుగా మారిపోతుందన్నారు. సినీ రంగ పెద్దలతో మాట్లాడి, సినీ రంగానికి ఊతం ఇచ్చే విధంగా మా చర్యలు ఉంటాయన్నారు. సినీ రంగానికి పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

## ఎపి అంటేనే పోలవరం..అమరావతి

➢ మొదటి పేజి తరువాయి

ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరావతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టామని అన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది. ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా చూశాం. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం కట్టి, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అనిపించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వంసం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించామని అన్నారు. శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అయినా రాజధానిపైన బురదజల్లే ప్రయత్నం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దెబ్బతీయాలని చూశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని ఆరోపించారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియంను తరిమేశారు. ఇక్కడి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తే వారిపై ఎన్నో అపవాదులు వేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. అయిదేళ్ల తర్వాత మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఇలాంటి వ్యక్తులకు ఓటేసిన వారు ఆలోచించుకోవాలి. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నదే తమ సంకల్పమని అన్నారు. కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70-80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా చేస్తాం.

## బి.ఆర్.ఎస్.వి ఆద్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం

మిర్యాలగూడ టౌన్ జూన్ 20 (నిజం చెపుతాం)

నీట్ పరీక్ష ను రద్దు చేయాలని కోరుతూ బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారి పిలుపు మేరకు ఈరోజు బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ్ ఆద్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని బస్ స్టాండ్ ఎదురుగా ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు.. ఈ సందర్భంగా వెంటనే నీట్ పరీక్ష ను రద్దు చేయాలి డిమాండ్ చేశారు కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి నాయకులు మహేష్ నాయుడు, శ్రీకాంత్, మహేష్ గౌడ్, శోబన్ బాబు, సుభాని, గణేష్ రెడ్డి, హుస్సైన్, ఫెరోజ్, ఆయాజ్, ఇర్ఫాన్, నాగరాజు, ఓంకార్, తేజ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు..

## మిర్యాలగూడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో శ్రీమతి నారా భువనేశ్వరమ్మ గారి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ టౌన్ జూన్ 20(నిజం చెపుతాం) తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకరేశ్వర్లు గారు కేకు కట్ చేసారుఈ సందర్బంగా మాట్లాడుతూ భువనేశ్వరి గారు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో ఎంతో మంది పేద విద్యార్థుల కు చేయూత ఇస్తున్నారు,ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ లో నిరు పేద పేషంట్ లను ఆదుకొన్నారు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజ్మెంట్ గా నే కాకుండ మన నాయకున్ని అక్రమ అరెస్ట్ ను ప్రతి గడప కు తీసుకుని పార్టీ విజయానికి కృషి చేశారు అన్నారు .పట్టణ పార్టీ కన్వినర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మండల పార్టీ కన్వినర్ చిలకల వెంకన్న టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాలకృష్ణ రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంత రాములురాష్ట్ర టి ఎన్ ఎస్ ఎఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు దాసరాజు జయ రాజు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్ పోట్ల శంకర్ రావు సజ్జల వెంకట్ రెడ్డి అనుముల సైదులు నుసుమ్ నగేష్ తెలుగు యువత ఇండ్ల గణేష్ కన్నీకంటి శ్రీనివాస్ శోభనద్రి పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలలో ఫీజులు నియంత్రించడంలో విద్యాశాఖ పూర్తి నిర్లక్ష్యం ...?

**అంబేద్కర్ చౌరస్తాలో నిరసన**

**బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ టౌన్ జూన్ 20 (నిజం చెపుతాం)

మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దందా విచ్చలవిడిగా నడుస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు ప్రైవేటు పాఠశాలలపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవటాన్ని నిరసిస్తూ మిర్యాలగూడలో. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కళ్ళకి గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు మరియు పుస్తకాలు యూనిఫామ్స్ టై బెల్ట్ ల పేరిట వ్యాపారం కొనసాగిస్తున్నప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అన్ని ఆయన అన్నారు విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది విద్యాశాఖ నిర్లక్ష్యానికి పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు విద్యని విచ్చలవిడిగా వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తానికి సిద్ధమై ఉన్నామని ఆయన హెచ్చరించారు ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఇలాంటి నియమ నిబంధనలు ఉన్నాయో ఒక్కసారి విద్యాశాఖ అధికారులు గుర్తుచేసుకొని పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలలో పేద విద్యార్థులకు న్యాయమైన విద్యని అందించే విధంగా. చర్యలు తీసుకోకపోతే ప్రతి పాఠశాల ఎదుట మరియు విద్యాశాఖ కార్యాలయం ఎదుట బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆర్లపాడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, సిద్ధం రాజు, నరేష్, గంగాధర్, జానీ, ఉపేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న చౌటుప్పల్ పోలీసులు

**గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలింపు**

చౌటుప్పల్,జూన్ 20 (నిజంచెపుతాం):



లారీలో ప్రయాణం చేస్తూ గుండె నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ రాచకొండ కమిషనరేట్ పోలీస్ సిబ్బంది సకాలంలో వైద్య సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్న సంఘటన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి కొవ్వూరు కు చెందిన అర్జున్ కుమార్ అతని తండ్రి చెల్లి వెంకటరమణ గురువారం చౌటుప్పల్ టౌన్ తంగడపల్లి ఎక్స్ రోడ్ లో సుమారుగా తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో ఆంధ్ర నుండి లారీ నెంబర్ %ూ్రా39ు%5468 లో వస్తున్న అర్జున్ కుమార్ అనే వ్యక్తి అటుగా పెట్రోలింగ్ చేస్తున్న చౌటుప్పల్ పిఎస్ బ్లూ కోర్టు సిబ్బంది పి.నాగరాజు పీసీ 1062,హెచ్ 586 వెంకటేష్ లను చూసి లారీ ఆపి వారిని కలిసి ఇక్కడ ఏమైనా ఆసుపత్రి ఉందా అని అడుగగా బ్లూకోర్టు పోలీసు వారు ఏం జరిగిందనే విషయం తెలుసుకోగా వాళ్ళ నాన్నగారైన చెల్లి వెంకటరమణ(55)కు ఛాతిలో బాగా నొప్పి వచ్చి చిట్యాల నుండి బాగా ఇబ్బంది పడుతున్నాడనే విషయాన్ని తెలియజేసినాడు. వెంటనే బ్లూకోర్టు సిబ్బంది అప్రమత్తమై వాళ్ల తండ్రి అయిన చెల్లి వెంకటరమణను వారి యొక్క వాహనంపై చౌటుప్పల్ అర్బన్ హెల్త్ సెంటర్ కి తీసుకెళ్లారు.అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ పరిశీలించి అతనికి హార్ట్ ఎటాక్ అని లక్షణాలు ఎక్కువగా ఉన్నాయనీ ప్రాథమిక చికిత్స చేసి ఇంకా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు.వెంటనే పోలీస్ సిబ్బంది, హాస్పిటల్స్ సిబ్బంది సహకారంతో అంబులెన్స్ పిలిపించుకొని వెంకటరమణను హైదరాబాద్ కు మెరుగైన చికిత్స నిమిత్తం పంపించారు.ఈ విషయంలో సహాయ సహకారాలు అందించిన పోలీసువారికి వెంకటరమణ కుమారుడైన అర్జున్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసి తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ చాలా చక్కగా అమలవుతుందని తెలిపినాడు.ఈ సందర్భంగా సహాయం అందించిన పోలీసు సిబ్బంది మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ గురించి తమ సీఐ అశోక్ రెడ్డి ప్రతిరోజు తమకు రోల్ కాల్ లో చెప్తారని తెలియజేసినారు. సిఐ అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప దేవాలయం 9వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

చౌటుప్పల్,జూన్ 20 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ అయ్యప్ప దేవాలయం తొమ్మిదవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం మరియు సత్య నారాయణ స్వామి వ్రతములు మరియు శ్రీ రమాదేవి సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవములు అత్యంత వైభవంగా జరిగాయి.శ్రీ రమాదేవి సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కామీశెట్టి చంద్రశేఖర్ శ్రీదేవి దంపతులు కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం దేవాలయంలో మహా పడిపూజ ఘనంగా చేశారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, బొడిగె బాలకృష్ణ తాడూరి పరమేష్, మరియు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉడుగు రమేష్, అంతటి రాము, శంకర్,చింతల సాయిలుబొడ్డు రాజేంధర్ గుర్రం వెంకటేశం తీరంధాస్ జగన్నాధం,దాసోజు లింగా చారి,దాసోజు మధు చారి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మంచికంటి భాస్కర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అతిథితులకు బొకేలను ఇవ్వ వద్దు - పేద రైతులను రక్షించుకుందాం...

**చిన్న చిన్న మార్పులతో సమాజంలో గణనీయమైన.... విప్లవం**



సూర్యాపేట ప్రతినిధి జూన్ 20 నిజం చెపుతాం

నిరోధాలు మరియు సంకోచం పక్కన పెడితే. పుట్టిన రోజున, పెండ్లి ఫంక్షన్ లలో పూల బొకేలకు బదులు, పండ్లను ఇచ్చే పద్ధతి మొదలు పెట్టకూడదా? ఎందుకంటే ప్రజలు తరచుగా ఇచ్చిన బొకేలను వదిలివేస్తారు. కూరగాయలు, మరోవైపు, తినవచ్చు. గులాబీకి బదులుగా, మీరు జామ, పచ్చి మామిడి, నిమ్మ, ఉసిరి, సపోటా మొదలైన చవకైన కాలానుగుణ పండ్లను కూడా ఇవ్వవచ్చు.బుట్ట పరిమాణాన్ని బడ్జెట్ ప్రకారం సర్దుబాటు చేయవచ్చు. బుట్టను ప్లాస్టిక్‌తో చుట్టే బదులు, మీరు కాటన్ క్లాత్‌ని ఉపయోగించవచ్చు. వివిధ కూరగాయలు చాలా ఖరీదైనవి అయితే, మీరు కేవలం ఒకటి లేదా రెండు ఇవ్వవచ్చు. ఈ మార్పు మన రైతు సోదరులకు కూడా మన కృతజ్ఞతలు తెలియజేస్తుందిలి.పాశ్చాత్య ఆచారాలను గుడ్డిగా అనుసరించడం కంటే మన దేశీయ సాంస్కృతిక విధానాలను స్వీకరించడం ఎల్లప్పుడూ మంచిది.

ఈ చిన్న సంజ్ఞ మన చిన్న మరియు సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితిని కొంత వరకు మెరుగుపరుస్తుంది. చిన్న చిన్న మార్పులు సమాజంలో గణనీయమైన విప్లవాన్ని తీసుకురాగలవు.

## అఖిలాంధ్ర సాదు పరిషత్ అయోధ్య మహా సభ ఆహ్వాన కమిటీ సభ్యులు గా ఈగా దయాకర్ గుప్త.



హైదరాబాద్ ప్రతినిధి జూన్ 20 నిజం చెపుతాం

జూన్ 23 నుండి జూన్ 25 వరకు శ్రీరామ జన్మభూమి అయోధ్యలో జరుగు అఖిలాంధ్ర సాధు పరిషత్ మహాసభలకు సూర్యాపేటకు చెందిన సదాచార్ ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్త కు ఆహ్వాన కమిటీ సభ్యులుగా భాగ్యనగర్ అయోధ్య శ్రీరామ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు చల్లా శ్రీనివాస్ శర్మ హైదరాబాదులోని సంఘ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఈగ దయాకర్ గుప్త మాట్లాడుతూ లోక కళ్యానార్థం దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒకచోట అఖిలాంధ్ర సాధు పరిషత్ సభలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సంవత్సరం అయోధ్యలో జరుగు ఈ సాధు పరిషత్తు సభకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టమన్నారు ఈ మహా సభలకు దేశవ్యాప్తంగా సాదువులు హాజరై ఆధ్యాత్మిక ప్రవచనాలు అందజేస్తారని తెలిపారు. ఈ సభలకు ముఖ్య అతిథిగా ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్య నాథ్ మహా రాజ్ హాజరవుతున్నట్లు తెలిపారు.ఇంతటి సేవచేసే అవకాశాన్ని కల్పించిన చల్లా శ్రీనివాస శర్మ కు ధన్యవాదములు తెలిపారు. అయోధ్యలో జరిగే ఈ సాదు పరిషత్ సభలకు భక్తులు పాల్గొని తరి0చగలరని కోరారు.

## నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ




తుంగతుర్తి జూన్ 20 (నిజం చెపుతాం)

నులి పురుగులను నివారిస్తే నే చిన్నారుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఎంఈఓ బోయినీ లింగయ్య, ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ అన్నారు. నులి పురుగుల జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల, వివిధ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. ప్రభుత్వం వీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని వివరించారు

. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ నీలా రాణి, డాక్టర్ లింగమూర్తి, పీహెచ్ఎన్ సైదమ్మ ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సూరి సోమయ్య యాదగిరి నాయక్, వైద్య సిబ్బంది భారతి, చారి మంజుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమానులు అన్నదాన కార్యక్రమం



గరిడేపల్లి జూన్ 20 (నిజం చెబుతాం)

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయానికి గుర్తుగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం గరిడేపల్లి మండలకేంద్రంలో గల సాయిబాబా ఆలయంలో పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా, పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా నేరేడుచర్ల, గరిడేపల్లి జనసైనికులు కలిసి అన్నదానం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, ఆలయ నిర్వహకులు రవిబాబు, నేరేడుచర్ల జనసేన యువకులు కోమ్మరాజు శ్రీను, అనిల్ నాయుడు, చందు, సాయి చరణ్, సాయి, వాసు నాయుడు, ప్రసాద్, భాను, గరిడేపల్లి జనసేన యూత్ నరసింహ చారి, నరేష్, సతీష్, కరుణాకర్, శివ, అంజి, వీరబాబు మరియు భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతంచిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో

నేరేడు చర్ల 20(నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు కెప్టెన్ నలమాధవ్ ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొణతంచిన్న వెంకటరెడ్డి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ లు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రణపంగా నాగయ్య షేక్ బాషా సింగల్ విండో డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ మత్స్య సొసైటీ చైర్మన్ యామిని వీరయ్య నాయకులు పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ చిన్న సీతారాం రెడ్డి కొనతం రాంరెడ్డి కుంకు శ్రీను భరత్ పాండు నాయక్ ఆదిరెడ్డి గజ్జల కోటేశ్వరరావు జంగిలి వెంకటేశ్వర్లు భారీ సోమయ్య పోన్నం సుఖేందర్ గౌడ్ పిల్లుట్లవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం




నేరేడు చర్ల 20(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల శాంతినగర్ నందు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అనసూర్య గారి అధ్యక్షతన క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి చిన్న పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను వేయడము జరిగినది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయుట వలన చిన్న పిల్లల్లో రక్తహీనత తగ్గి పోషణం పెరగడం మెరుగైన శారీరక అభివృద్ధి చురుకుదనం ఆరోగ్యవంతమైన నేటి బాలలు రేపటి భావిభారత ఆరోగ్యవంతమైన పౌరులుగా తయారు అవుతారని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అనసూర్య గారు మాట్లాడుతూ ఈ ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం వలన చిన్న పిల్లల్లో నులిపురుగులు నశించిపోయి పిల్లల్లో చురుకుదనం మానసిక అభివృద్ధి పెరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మసీదా బేగం ఆశా వర్కర్ కొదమ గండ్ల రాజ్యం క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

తిరుమలలో మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,జూన్20 (నిజంచెపుతాం): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించాలని దేవ దేవున్ని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రార్థించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టి సమర్థవంతుడైన ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించేలా ఆశీర్వదించాలని కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయన వేడు కున్నారు.గురువారం ఈ మేరకు కుటుంబ సభ్యులతో కలిసి కాలినడకన తిరుమలకు చేరుకుని దేవదేవున్ని దర్శించుకుని ప్రార్థించారు. అనంతరం తిరుమలలో మీడియా తో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బలమైన ముద్రవేసినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గ కూర్పులో సమీకరణాల పేరా కులాలు, మతాలు,బంధుత్వాలతో ప్రమేయం లేకుండా రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకునేలా దీవించాలని దేవదేవుడిని కోరారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సమర్థవంతమైన కాంగ్రెస్ ప్రజారంజక పాలన కొనసాగనుందన్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో కలిసిమెలిసి ఉండేలా చూడాలని దేవదేవుడిని కోరినట్లు పేర్కొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపర్చాలి



జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీతో విద్యనందించాలి.

బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం జూన్ 20(నిజంచెపుతాం):ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలుపరుస్తూ, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలి అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్టంలో ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా యూనిఫాం,పాఠ్యపుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి "వేల రూపాయలను" తీసుకుంటున్నా.సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నా అధికారులు "చోద్యం" చూస్తున్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం 25శాతం పేద,మధ్య తరగతి విద్యార్థులకు సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఎక్కడా అమలుపర్చడం లేదు.అమలుపర్చని పాఠశాలలపై చర్యలు తీసుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎం.ఈ.వో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి... అదేవిధంగా ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులను సీజ్ చేయాలని అన్నారు.అదేవిధంగా జర్నలిస్టుల యొక్క పిల్లలకి పూర్తి రాయితీతో కూడిన విద్యను అందించాలని అన్నారు.

## పిల్లల బడి బాటే రేపటి వారి భవిష్యత్తు బాటలు



వాకుండోత్ భన్సీలాల్ నాయక్

సంస్థాన్ నారాయణపురం జూన్20(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పరిధిలోని వాచ్య తండా లోని ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్న బన్సీలాల్ తండాలోని పిల్లలు అందరూ పాఠశాలకు వచ్చి విద్యను నేర్చుకోవాలని తండాలోని ఇంటింటా పిల్లల తల్లి తండ్రులతో మాట్లాడుతున్నారు .నేటి పిల్లల బడిబాటి రేపటి వారి భవిష్యత్తుకు బంగారు బాటలవుతాయని చదువుతోనే విద్యార్థులు ఏదైనా సాధించవచ్చు అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానం కల్పించాలి



కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్

సంస్థాన్ నారాయణపురం జూన్20(నిజంచెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టి సమర్థవంతుడైన ప్రజా నాయకుడు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో బలమైన ముద్రవేసినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించినట్లయితే మునుగోడు నియోజవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పోవడానికి కృషి చేస్తారని అన్నారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం



నిజం చెపుతం న్యూస్(తిరుమలగిరి సాగర్)జూన్ 20 జాతీయ నులి పురుగులదినోత్సవం సందర్భంగా నేడు జడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ సమక్షంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పల్లె దావఖాన డాక్టర్ మంజుల విద్యార్థులకు నులి పురుగుల నివారణ టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నులి పురుగులమాత్రలు వేసుకోవడం వల్ల విద్యార్థులు చురుగ్గా ఉంటారు మరియు. నులి పురుగుల వల్ల రక్తహీనత నివారించవచ్చు. విద్యార్థులు కొంచెం బరువు కూడా పెంచుకుంటారు. అని తెలియజేశారు విజయ, ఆశా వర్కర్ ఎల్లమ్మ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సాగర్లో అంబరాన్నంటిన జానారెడ్డి జన్మదిన సంబరాలు

తిరుమలగిరి (సాగర్) జూన్ 20( నిజం చెప్తాం న్యూస్)




జానా రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు.

లిజన్మదిన వేడుకల సందర్భంగా నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్ లోని రోగులకు మరియు హాస్పటల్ సిబ్బందికి పలు రకాల పండ్లు పంపినిచేశారు.ఈ కార్యక్రమంలోఅనుమల మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , ఓబిసి నియోజకవర్గం అధ్యక్షులు ఉంగరాల శ్రీను,నందికొండ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సల్ల హనుమంత రెడ్డి,నాగార్జున సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు,ఉపాధ్యక్షుడు మేకల శ్రీకాంత్,నందికొండ ఓబిసి అధ్యక్షులు జంగయ్య,నందికొండ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మలపల్లి రంగారెడ్డి,నందికొండ కాంగ్రెస్ పార్టీ టౌన్ జనరల్ సెక్రటరీ బాలాజీ నాయక్,నందికొండ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఏరబోయిన సురేష్,సుమన్, ముజీబ్,మణిదీప్,డైరెక్టర్ సాయికుమార్, రోషన్, జావిద్,నిర్మల,జానీ, జానకి రెడ్డి,ధనుష్,సంయుత్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నలి పెద్దాం



తిరుమలగిరి ( సాగర్) జూన్ 20 (నిజం చెప్తాం న్యూస్)

తిరుమలగిరి మండలంలోని శీతల తండా, నేతాపురం పాఠశాలలో గురువారం పిల్లల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే నులి పురుగుల నివారణ లక్ష్యంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరిగింది. ఈ మాత్రలను 1-19 సంవత్సరాల వయసు గల వారికి అంగన్వాడి కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేయడం జరిగింది లేని పిల్లలను గుర్తించి ఈనెల 27వ తారీకున ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆల్బెండజోలు మాత్రల పంపిణీ చేస్తారు. ఆరుబయట చెప్పులు లేకుండా తిరగడం ,చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనలు చేయడం ,అపరిశుభ్ర వాతావరణంలో పిల్లల పేగుల్లోకి నూలి పురుగులు చొచ్చుకొని పోయి వృద్ధి చెందుతాయి. ఆ నులిపురుగుల కారణంగా రక్తహీనత ,పోషకాల లోపం ,ఆకలి లేకపోవడం , శారీరక బలహీనత, బరువు తగ్గడం, విరేచనాలు తదితర లక్షణాలు పిల్లలో తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. కావున పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని వైద్యులు సూచించారు .ఈ కార్యక్రమంలో యం ఎల్ హెచ్ పి ఆర్ మౌనిక, ఏఎన్ఎం కే సరిత అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

## మల్లేపల్లిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి



-సిపిఎం డిమాండ్

వలిగొండ జూన్ 20 (నిజం చెపుతాం)

వలిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోని మల్లేపల్లిలో అండర్ గ్రౌండ్ పాడైపోయి రోడ్డుపై మురికినీరు ప్రవహించడం కారణంగా పాడైపోయిన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. గురువారం మల్లేపల్లి గ్రామంలో మురికి నీరు పారడంతో పాడైపోయిన బీటీ రోడ్డుపై సిపిఎం వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ వెలువర్తి, మొగిలిపాక, కేర్చిపల్లి గ్రామాల ప్రజలు నిత్యం వలిగొండ మండల కేంద్రానికి వివిధ పనుల కోసం వచ్చిపోతుంటారు. ఈ రోడ్డుపై మురికి నీరు పారుతుండటంతో గుంతలుపడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే అనేకమంది ప్రయాణికులు ఈ గుంతల్లో పడి గాయాల పాలైనరని అన్నారు. సంవత్సరం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని వెంటనే పాడైపోయిన అండర్ గ్రౌండ్ నిర్మాణం చేపట్టి రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరు కారణంగా పాడై గుంతలుపడిన బీటీరోడ్డుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సిపిఎం పట్టణ నాయకులు వేముల లక్ష్మయ్య, కొండూరు సత్తయ్య, ఎండి షాహిద్, గ్రామ ప్రజలు పల్లెర్ల లక్ష్మయ్య, భిక్షపతి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య జానారెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం..!



మిర్యాలగూడ టౌన్ జూన్ 20 (నిజం చెపుతాం)

మాజీ సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రివర్యులు, కుందూరు జానారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవం గురువారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్కు స్కూల్లో కేక్ కట్ చేసి జరిపారు.అమంతరం స్కూలు పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులను పంచడం జరిగింది.ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రం ఏర్పడటానికి జేఏసీ చైర్మన్ గా జానారెడ్డికృషి మరువలేనిదని తెలియజేశారు. అలాగేరాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కెప్టెన్‌గా దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుపగిడి రామలింగయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్మెరుగు రోశయ్య, కౌన్సిలర్లు ఖాదర్, ఉదయ్ భాస్కర్, మలగం రమేష్,కాంగ్రెస్ నాయకులు సత్యం, గోవింద్ రెడ్డి, కోలవెంకన్న, సైదిరెడ్డి ,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

-అభ్యర్థులకు న్యాయం చేయాలి

-సిపిఎం డిమాండ్



వలిగొండ జూన్ 20 (నిజం చెపుతాం)

దేశ వ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పెద్ద ఎత్తున అక్రమాలు, అవకతవకలు జరిగాయనివెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని అభ్యర్థులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి-నల్గొండ మెయిన్ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీకేజీపై నీట్ అభ్యర్థులు గగ్గోలు పెడుతున్న కేంద్రంలో మోడీ నేతృత్వంలోని అధికారంలోకి వచ్చిన ఎన్డిఎ సంకీర్ణ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటానికే నిర్ణయించుకుందన్నారు ఏమాత్రం స్పందించకుండా వ్యవహరిస్తోందని కొన్ని రోజులుగా నీట్ స్కాంపై అభ్యర్థులు గగ్గోలు పెట్టడంతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చివరికి సుప్రీం కోర్టు కేంద్రానికి, నీట్‌ను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఎ)లకు నోటీసులు జారీ చేశాక ఎట్టకేలకు విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి రెండు చోట్ల అక్రమాలు జరిగినట్లు గుర్తించామని అంగీకరించారు. కానీ ఈ కుంభకోణంపై విచారణ జరిపిస్తామనికాని, అభ్యర్థులకు ఏవిధమైన న్యాయం చేస్తామనికాని తెలపలేదన్నారు, నీట్‌లో అవకతవకలే జరగలేదని కేంద్రం చెబుతూ వచ్చిందన్నారు. బిజెపి ఏలుబడిలోని గుజరాత్‌లో అవకతకలు జరిగాయని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతో ఒక్కసారిగా అక్రమాల పుట్ట పగిలినట్లయిందని, దేశ వ్యాప్తంగా అనేకమంది ఈ కుంభకోణంలో ఉన్నారని కేవలం 13 మందిని అరెస్ట్ చేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారన్నారు. బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల కేంద్రంగా నీట్ స్కాం విస్తరించినట్లు అర్థమవుతోందన్నారు. కోర్టుల్లో విచారణ సందర్భంగా వెల్లడవుతున్న 'నీట్' అక్రమాలు అందరినీ నివ్వెరపరుస్తున్నాయన్నారు. 67 మంది అభ్యర్థులకు 720 మార్కులొచ్చాయి. వారిలో హర్యానాకు చెందిన ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన అరుగురు ఉన్నారని దిన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందన్నారు ఒఎంఆర్ షీట్లలో ఒక విధంగా స్కోరింగ్ కార్డుల్లో మరొక విధంగా మార్కులొచ్చాయని అనూహ్యమైన రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెరిగాయని ఈ అక్రమాలు మచ్చుకు మాత్రమే నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరిపిస్తే మరెన్నో అక్రమాలు వెలుగు చూడొచ్చున్నారు. వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా ఒకే ఎంట్రన్స్ టెస్ట్ ఉండాలంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ యాక్ట్‌ను 2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని, నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ప్రవేశపెట్టిందని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో నీట్ సరైనది కాదని పలు రాష్ట్రాలు ఆనాడే అభ్యంతరం పెట్టాయని సామాజిక న్యాయానికి, అభ్యర్థులకు, పేదలకు, గ్రామీణ విద్యార్థులకు నష్టమన్న ఆందోళనలు బలంగా వ్యక్తమయ్యాయని, ప్రైవేటు కోచింగ్ సెంటర్ల దోపిడీకి అవకాశం ఇవ్వడమేనన్న విమర్శలూ వచ్చినప్పటికి కేంద్ర బిజెపి సర్కారు పెడచెవినపెట్టి తాను అనుకున్నది చేసిందని నేడు ఆచరణలో ఆ ఆందోళనలన్నీ నిజమయ్యాయన్నారు. నీట్ పరీక్షను 24 లక్షల మంది రాశారని వారి భవిత అగమ్యగోచరం కావడం బాధాకరమని సుప్రీం లేదా హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపిస్తేనే కుంభకోణం దానితో సంబంధం ఉన్న వారి గుట్టు రట్టవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు పలుసం స్వామి, వేముల లక్ష్మయ్య, నల్లగంటి శంకరయ్య, గోపగాని కుమార్, నరసింహ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



విద్యార్థులకు ప్యాడ్స్,నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన బాత్క శేఖర్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం జూన్20 (నిజంచెపుతాం ):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అల్లందేవి చెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలని చదువుల్లో రాణించి తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వకుల,గ్రామ ప్రజలు గుండు రాజు,బి. ఉపేందర్,గాలయ్య,నర్సింహ, జంగయ్య,భగవంత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో బిఎల్ఆర్



మిర్యాలగూడ టౌన్ జూన్ 20(నిజం చెపుతాం).ఈరోజు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ గారు మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య వంతగా ఉంటేనే వారు చదువులో కూడా ముందుకు వెళ్లగలరని అన్నారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా కుందూరు జానారెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ టౌన్ జూన్ 20(నిజం చెపుతాం). ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీ లిగౌ, శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా బంధువు గౌ,, శ్రీ కుందూరు జానారెడ్డి గారి, మరియు ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు గౌ,, శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌ,, శ్రీ పొదిల శ్రీనివాస్ గార్ల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి -%దీూ=% గారు.. మరియు డిసిసి అధ్యక్షులు గౌ,, శ్రీ కేతావత్ శంకర్ నాయక్ గారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రారంభం**



నేరేడు చర్ల 20(నిజం చెపుతాం న్యూస్):

నేరేడు చర్ల మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ,కౌన్సిలర్ . నాగయ్య , ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జయ మండల వైద్య అధికారి నాగిని సూపర్వైజర్ శ్రీనివాస్ శ్యాంసుందర్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య సునిత . మధు గ,ఉపాధ్యాయులు ఆశాలు పాల్గొన్నారు

## రెవిన్యూ శాఖ మంత్రి అనగానిని కలిసిన మార్గాని సోదరులు

**కడియం నర్సరీల అభివృద్ధి కి మంత్రి హామీ**



రాజమహేంద్రవరం రూరల్: జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

రాష్ట్ర రెవిన్యూ , స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ప్రముఖ నర్సరీ రైతులు, రాష్ట్ర టీడీపీ నాయకులు ,బీ సీ నాయకులు మార్గాని సత్యన్నారాయణ, వీరబాబు సోదరులు కలిశారు. అమరావతి లోని మినిస్టర్ పోడియం లో మంత్రిని కలిసి అరుదైన విదేశీ జాతి పోడో కార్పస్ మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు . మార్గాని సోదరులకు దగ్గర బంధువైన మంత్రి అనగాని వారిని ఆత్మీయంగా పలకరించారు..కొద్ది సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా మంత్రి ని కడియం నర్సరీలకు విచ్చేయాలని మార్గాని ఆహ్వానించారు. నర్సరీ రంగానికి సంబంధించి కొన్ని సమస్యలను మార్గాని మంత్రి దృష్టి కి తీసుకెళ్లారు. ప్రధానంగా నర్సరీలు విస్తృతంగా విస్తరించాయని ఋణాల పై మార్టగేజ్ ఫీజులు రైతులకు భారంగా మారాయని మార్గాని తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి మరో సారి భేటీ అయ్యి కడియంనర్సరీల అభివృద్ధికి తమ శాఖ తరుపున అవసరమైన అన్ని సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు...

## విద్య కిట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే బొమ్మిడి..



పోడూరు జూన్ 20,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలోని 15 వార్డు పీచుపాలెం మున్సిపల్ హై స్కూల్, 24 వార్డు రుస్తుంబాద కొత్తపల్లి సుబ్బారాయుడు మున్సిపల్ హై స్కూల్లో జరిగిన ప్రభుత్వ విద్యా కిట్లు పంపిణీ కార్యక్రమానికి నర్సాపురం ఎమ్మేల్యే బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని నాయకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు, మున్సిపల్ చైర్మన్ బర్రి శ్రీ వెంకటరమణ, కమిషనర్ డాక్టర్ కేవీ రావు, ఎం ఈ ఓ పుష్పరాజ్యం, పలువురు కౌన్సిలర్స్, సర్పంచ్ లు, నాయకులు,కార్యకర్తలు, జనసైనికులు ,వీరమహిళలు, అధికారులు ఉన్నారు.

## కడియం తాసిల్దార్ కు ఉత్తమ సేవా పురస్కారం



రాజమహేంద్రవరం: జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

రెవిన్యూ దినోత్సవం సందర్భంగా ఉత్తమ రెవెన్యూ అధికారిగా జెసి తేజ్ భరత్ చేతుల మీద అవార్డును కడియం ఎమ్మార్వో రమాదేవి అందుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రం కడియం రెవెన్యూ కార్యాలయం నందు జూన్ 20 గురువారం రెవెన్యూ దినోత్సవం (రెవెన్యూ డే) రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె రెటవెన్యూశాఖ అందించే సేవలపై అవగాహన కార్యక్రమం మరియు రెవెన్యూ రికార్డులు, అడంగల్, 1-బి ప్రభుత్వ, దేవాదాయశాఖ, వక్ఫ్ భూముల పై అవగాహన కల్పించారు. మండలంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న అనుభవజ్ఞులైన వీఆర్ఏలు కడియం గ్రామానికి చెందిన కే సూరిబాబును, వేమగిరి గ్రామానికి చెందిన ఎం కొండలరావులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రెవెన్యూ మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు దాన్యం బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలి. సిపిఎం...



పోడూరు జూన్ 20,నిజం న్యూస్ ప్రతినిధి. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఎం మండలకార్యదర్శి పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు తాశిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంఆర్ఓ కి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ రైతులు దాల్వా దాన్యాన్ని గత రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మి సుమారుగా రెండు నెలలు కావస్తుందన్నారు.ఇంత వరకూ డబ్బులు చెల్లించక పోవటంవలన ఎరువులకు మందులకు తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం బకాయిలను విడుదల చెయ్యాలని కోరారు.అలాగే కవులు రైతులందరికి గుర్తింపు కార్డులు యివ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు మోడే మోజెస్,గెద్దాడ దవలనేత్రుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు నారాయణ ను కలిసిన ముదిగుబ్బ దళిత నాకుకుడు పవన్ కుమార్



ధర్మవరం జూన్ 20 (నిజం చెపుతాం) పట్టణంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మవరం ఇంచార్జ్ నీడిమామిడి విష్ణు నారాయణ ను ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం కేంద్ర దళిత నాయకుడు పవన్ కుమార్ ఈరోజు ధర్మవరం పట్టణంలోని విష్ణు గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ ఒక దళిత మధ్యతరగతి కుటుంబం నుంచి ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చి సత్యసాయి జిల్లాలో దళితుల కోసం దళితుల ఎదుగుదల కోసం పోరాటం చేస్తున్న విష్ణు నారాయణ తనకంటూ యువతలో ప్రత్యేక గుర్తింపు సాధించడం చాలా సంతోషం దళితులు ఎవరు తక్కువ కాదు దళితులలో కూడా రాజకీయ నాయకులు ఉంటారు అని జిల్లా మొత్తం అనుకునే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేసిన విష్ణు నారాయణ ను ఈరోజు నేను కలవడం చాలా సంతోషం అని అదేవిధంగా రాబోవు రోజుల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముదిగుబ్బ మండలంలో నిర్వహించబోయే ఏ కార్యక్రమానికైనా ముదిగుబ్బ మండలం దళిత యువతను ఏకతాటిపై తీసుకొచ్చి ముదిగుబ్బ మండలం తరపున పూర్తిస్థాయి మద్దతు నిడిమామిడి విష్ణు నారాయణ కు ఇస్తామని

దళిత నాయకుడు పవన్ కుమార్ విష్ణు నారాయణ ప్రశంసించి శాలువతో సత్కరించడం జరిగింది అనంతరం విష్ణు నారాయణ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో సర్పంచ్ ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎలా ముందుకు వెళ్లాలి అని కార్యాచరణ గురించి చర్చిస్తూ అంతేకాక ముదిగుబ్బ మండలంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున సర్పంచ్ ఎన్నికలలో అందరితో పాటు దళితులకలకి కుడా ప్రాధాన్యత ఇస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిడిమామిడి విష్ణు నారాయణ తెలియజేశారు

## రాయితీపై విగ్రహాల పంపిణీ.. టీటీడీ ధర్మకర్త నక్కల వెంకటేశులు...



ధర్మవరం జూన్ 20 (నిజం చెపుతాం) తిరుమల తిరుపతి దేవస్థానం వారు గత కొన్ని సంవత్సరాలుగా నూతనంగా నిర్మించు దేవాలయాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రాంతాలకు విగ్రహాలను రాయితీయులపై పంపిణీ చేస్తూ హిందూ ధర్మ సంస్కృతి సాంప్రదాయాలను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా బొమ్మనహాళ్లి గ్రామం కళ్ళు దేవరహల్లి అనే గ్రామంలో గల దేవాలయానికి తిరుమల, తిరుపతి దేవస్థానం వారు చెన్నకేశవ స్వామి, శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి విగ్రహాలను టీటీడీతరఫున పంపిణీ చేయడం జరిగిందని టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశులు తెలిపారు. అనంతరం ఆ గ్రామ దేవాలయ కమిటీ టీటీడీ వారికి, నక్కల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సికిల్ సెల్ మహమ్మారిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకమే



డాక్టర్ శివ శంకర్

రాజమహేంద్రవరం రూరల్,:జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్ కడియం)

నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలనే బలిగొనే ప్రాణాంతక మహమ్మారి సికిల్‌సెల్ అని, వ్యాధిని ముందుగా గుర్తిస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చునని కడియం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ శివ శంకర్ అన్నారు. కడియం మండలం లోని, మండల మహిళా సమైక్య భవనం లో కడియం సిహెచ్‌సీ పరిధిలో గురువారం సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సికిల్‌సెల్ వ్యాధి రాకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒక వేళ వ్యాధి లక్షణాలకు కారణమైన అంశాలను గుర్తించకపోతే సంతానంలో పిల్లలకు వ్యాధి సంక్రమించడానికి అవకాశం ఉందన్నారు. మనిషి శరీరంలో కొడవలి లాగా వంకర తిరిగి ఉన్న ఎర్ర రక్త కణాలనే సికిల్‌సెల్ అంటారన్నారు. ఇరవై నుంచి ఇరవై ఐదు రోజుల జీవితకాలం ఉండే ఈ ఎర్ర రక్త కణాలు కొడవలి మాదిరిగా ఉండడంతో రక్తాన్ని అవయవాలకు చేరవేయడంలో ఇబ్బందులు సృష్టిస్తాయన్నారు. ఇరవై ఐదు రోజుల్లో మరణించగానే అక్కడ కొత్త కణాలు ఏర్పడవన్నారు. అప్పుడు ఎర్ర రక్త కణాల సంఖ్య భారీగా తగ్గి, మనిషి వ్యాధుల బారిన పడతారన్నారు. సికిల్‌సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో పలు చోట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని కడియం, కడియపులంక, దుళ్ళ, మురమండ, వీరవరం, జైగురుపాడు, మాధవ రాయుడుపాలెం, పొట్టిలంక తదితర గ్రామాల్లో సికిల్‌సెల్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బి అప్పలకొండ, వైద్య ఆరోగ్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమములో ఎంతో సంతృప్తి ఉంది.. శ్రీ సత్య సాయి భజన మండలి.



ధర్మవరం జూన్ 20 (నిజం చెపుతాం) సేవా కార్యక్రమంలో నిర్వహించడంలో ఎంతో సంతృప్తి సంతోషం ఉంటుందని శ్రీ సత్య సాయి భజన మండలి పాత భజన మందిర నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 200 మంది రోగులకు పాలు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమానికి దాతలుగా పోడమల రాగని వారి కుటుంబ సభ్యులు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నటువంటి ఇటువంటి సేవా కార్యక్రమాలకు దాతలే కీలకంగా ఉన్నారని, వారి సహాయ సహకారాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి భజన మండలి వారు చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తాయని తెలిపారు. దాతల యొక్క సహకారం మరో రానిదని తెలిపారు. అనంతరం రోగులు ఆసుపత్రి సిబ్బంది తరపున వారు కృతజ్ఞతలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి పాత భజన మందిరం సత్యసాయి వాలంటీర్లు పాల్గొన్నారు.


## రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం దానం చేసిన వారవుతారు. ..



సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్.

ధర్మవరం జూన్ 20 (నిజం చెపుతాం) రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం అవుతుందని సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో శ్రీ చౌడేశ్వరి సేవా సమితి బీ రే శ్రీరాములు, రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చౌడేశ్వరి సేవా సమితి వారు, రక్తదాతలు, పలువురు ప్రముఖులు, ఆసక్తిగల రక్త దాతలు ఈ శిబిరాన్ని విజయవంతం చేశారు. అనంతరం సత్రశాల ప్రసన్నకుమార్, సోలిగాళ్ళ వెంకటేశులు మాట్లాడుతూ ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రక్తదాతలు ఇటువంటి సేవా కార్యక్రమములో పాల్గొనడం మానవతా విలువలను పెంచుతాయని తెలిపారు. రక్తదానం ఇచ్చుటదో అపూహలుకు పాల్పడవద్దని, మీరిచ్చే రక్తదానం ఎంతోమందికి పునర్జన్మను ఇస్తుందని తెలిపారు. ప్రస్తుతం రక్తదాన కొరత అధికంగా ఉందని, రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని రక్తదానం ఇవ్వటలో ఆసక్తి చూపాలని తెలిపారు. అనంతరం బీరే శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి రక్తము ఎంతో విలువైనదని, రక్త దాతలు ఇచ్చే ప్రతి బొట్టు ప్రాణాన్ని నిలబెడుతుందని, ఇప్పటికే చాలాసార్లు రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని, ఇందుకు సహకరించిన వారందరికీ కూడా హృదయపూర్వక శుభాకాంక్షలు వారు తెలియజేశారు, తల సేమియా వ్యాధులకు, గర్భిణీ, బాలింతలకు, ప్రమాదవశాత్తు గాయపడిన వారికి రక్తం ఎంతో అవసరం ఉందని తెలిపారు. 32 మంది రక్తదానాన్ని ఈ శిబిరంలో ఇవ్వడం జరిగిందన్నారు. వీరందరికీ సర్టిఫికెట్లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతా లోకేష్, బోనాల శివయ్య, పడికేరి నాగరాజు, ఉమ్మడిశెట్టి ప్రసాద్, మేకల శివయ్య, దాసరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు హోంమంత్రి కావాలి




కల్వకుర్తి జూన్ 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి.ఘర్షణలు, హత్యలు, అత్యాచారాలు, దారుణాలు పెరిగిపోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు నెలలుగా శాంతిభద్రతలను పర్యవేక్షించే హోంమంత్రి లేరు.ప్రజల భద్రతను పట్టించుకోవడం లేదు.అందుకే వెంటనే తెలంగాణ కు హోంమంత్రి కావాలి! ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర హోంమంత్రి ఎవరైతే బాగుంటుందని అధికారులు ప్రజలు వేచి చూస్తున్నారు.

## పొలాల్లో విద్యుత్ స్తంభాలు లేదా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న వారికి శుభవార్త





కల్వకుర్తి జూన్ 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- వ్యవసాయ భూమిలో ట్రాన్స్‌ఫార్మర్లు నేడు ప్రతి రంగంలో విద్యుత్తు చాలా అవసరమైన సాధనం. గృహాలు, దుకాణాలు, పెద్ద సంస్థలు మరియు పారిశ్రామిక రంగాలతో సహా అన్ని రంగాల అభివృద్ధి పరంగా నేడు విద్యుత్తు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యవసాయ రంగంలో విద్యుత్తు వినియోగం వల్ల పొలం మధ్యలో విద్యుత్ స్తంభం మరియు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం మనం చూడవచ్చు, వ్యవసాయ రంగంలో సమస్య కారణంగా అవసరమైన విద్యుత్ సరఫరా అవసరం.వ్యవసాయ భూమిలో ట్రాన్స్‌ఫార్మర్ లేదా స్తంభం నిర్మించి అవసరాన్ని బట్టి విద్యుత్ సరఫరా చేస్తే అలాంటి రైతులకు ఇప్పుడు శుభవార్త అందుతోంది. ఇది ప్రమాదకరంగా ఉండడంతో రైతుల వ్యవసాయ భూమిలో అమలు చేస్తున్నందున రైతులకు విద్యుత్ శాఖ, ప్రభుత్వం కొంత పరిహారం అందజేస్తున్నాయి. దీని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం మొత్తం అందుతుంది.

### ఎంత అందుకుంటారు?

భూమిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే వారానికి రూ.100 ఇస్తారు. గృహావసరాలకు 2000 నుంచి 5000 యూనిట్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం లభిస్తుంది. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ లైన్‌లో ఏదైనా లోపం ఉంటే ఫిర్యాదు చేసిన 48 గంటల్లోగా సరిచేయాలి. లోపం పరిష్కారం కాకపోతే, రోజుకు 50 రూపాయల పరిహారం ఇవ్వబడుతుంది.

### లీజు ఏర్పాటు ఉంది...

రైతు తన భూమిలో కరెంటు స్తంభం పెట్టేందుకు ఎలాంటి వివాదాలు లేవని ఎన్‌ఓసీ ఇస్తే ఆ కంపెనీ రైతుకు భూమి లీజు ఒప్పందం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. దాని ప్రకారం డబ్బులు ఇస్తారు. 5000 రూపాయల వరకు లీజు మొత్తం ఇవ్వబడుతుంది. అంతే కాకుండా, ల్యాండ్ పోల్‌ను ఇంటికి కనెక్ట్ చేయడానికి మీకు అనేక మినహాయింపులు కూడా లభిస్తాయి. కొత్త కనెక్షన్‌ను అందించడం కోసం మీరు ఖర్చు మినహాయింపును కూడా పొందుతారు.మొత్తం మీద ప్రస్తుతం రైతుల పొలాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసుకున్న వారికి అనేక సౌకర్యాలు లభించడంతోపాటు ప్రమాదాలు కూడా ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని చెప్పొచ్చు. కాబట్టి రెండు కోణాల్లోనూ ఆలోచించడం చాలా ముఖ్యం అని చెప్పొచ్చు.

## మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 20 (నిజం చెపుతాం):- నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సమీక్ష సమావేశం లో బుధవారం పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ షేట్కార్ శాసన సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం , మున్సిపాల్ కార్యకలాపాలపై మున్సిపల్ కమిషనర్ ని అడిగి తెలుసుకున్నారు పట్టణ ప్రజల కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని ఇప్పుడు వర్షాలు మొదలైనందున డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని అన్నారు , మున్సిపల్ కౌన్సిలర్ లు జనాలకు ఇబ్బంది వచ్చినా దగ్గరుండి చూసుకోవాలి అని అన్నారు అనంతరం జహీరాబాద్ ఎంపీ గా గెలుపొందిన లిసురేష్ కుమార్ షేట్కార్‌లికు శాసన సభ్యులు ,మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ కౌన్సిలర్ లు తో కలిసి సన్మానించారు కార్యక్రమంలో శాసన సభ్యులతో పాటు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ , వైస్ చైర్మన్ శంకర్ సెట్ , మున్సిపల్ కమిషనర్ , కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## తలసాని శంకర్ యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్) మహబూబ్ కాలేజ్ సికింద్రాబాద్ లో నిర్వహించిన మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరులు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ దశదిన కర్మకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

# ధరణి పోర్టల్ పై ప్రభుత్వం కీలక నిర్ణయం

**- తహసీల్దార్, ఆర్డీవోలకు లాగిన్.**


జూన్ 20 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ధరణి పోర్టల్ ప్రక్షాళన, భూసమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రైతులు, భూయజమానుల దరఖాస్తులు ఎక్కువగా ఉండడంతో ధరణి లాగిన్ ను ఆర్డీవోలు, తహసీల్దార్ లకు అప్పగించింది. జూన్ చివరి నాటికి ధరణి సమస్యలు ఓ కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.

### ధరణి దరఖాస్తుల పై ప్రభుత్వం కీలక నిర్ణయం...

బీఆర్ఎస్ ప్రభుత్వం భూముల లావాదేవీల కోసం ధరణి పోర్టల్ అందుబాటులోకి తెచ్చింది. అయితే ధరణి అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో కాంగ్రెస్ ప్రభుత్వం.ధరణి పై ఓ కమిటీ వేసింది. ఈ కమిటీ ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. ధరణి పోర్టల్ సాంకేత సమస్యలతో రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్న రైతులు, భూయజమానులకు ప్రభుత్వం ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ధరణిలోని భూసమస్యలకు పరిష్కారానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో పలు జిల్లాల్లో రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగింది. భూసమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు పాత దస్త్రాలను పరిశీలించాలని రెవెన్యూశాఖ అధికారులు నిర్ణయించుకున్నారు.

### తహసీల్దార్, ఆర్డీవోలకు ధరణి లాగిన్...

ధరణి సమస్యలపై కలెక్టర్లపై ఇటీవల సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి జూన్ చివరి నాటికి సమస్యల పరిష్కారాన్ని ఓ కొలిక్కి తీసుకోవాలని ఆదేశించారు. అయితే గతంలో ధరణి సమస్యలు పరిష్కరించేందుకు కలెక్టర్లకు మాత్రమే అధికారం ఉండేది. ధరణి దరఖాస్తులు పెద్ద సంఖ్యలో ఉండడంతో జాప్యం జరగకుండా ఉండేందుకు ఆర్డీఓలు, తహసీల్దార్లకు




ధరణి పోర్టల్ లాగిన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. జీఎల్ఎం, టీఎం-33, మిస్సింగ్ సర్వే నంబర్లు, భూమి హెచ్చుతగ్గులు, నిషేధిత జాబితాలోని భూములు, వారసత్వ భూములు, నాలా కన్వర్షన్, ఎన్నారైల భూములు, కోర్టు కేసుల్లోని భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఆర్డీఓలు, తహసీల్దార్లు బాధ్యతలు అప్పగించింది. రెవెన్యూ ఆఫీసుల్లో ధరణి సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.రెవెన్యూ కార్యాలయాల్లో డ్యాష్ బోర్డులు డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేసి ఏ తరహా భూ సమస్యలు ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని స్పష్టం చేస్తూ రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టరేట్‌తోపాటు ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో డ్యాష్ బోర్డులు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. దరఖాస్తుల పెండింగ్‌కు కారణాలను డ్యాష్ బోర్డుల్లో ప్రజలకు తెలియజేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ నెలాఖరు నాటికి పెండింగ్ దరఖాస్తులకు ఓ పరిష్కార మార్గం చూపాలని రెవెన్యూ యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత దరఖాస్తుల పరిష్కారం అయితే మరోసారి దరఖాస్తుల ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది.

### ధరణి పోర్టల్ ప్రక్షాళన....

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో లక్షలాది కుటుంబాలు భూసమస్యలు ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అంటోంది. ఆ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి, భూవ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాల్లో మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు సత్వర చర్యలు చేపట్టింది. ధరణి పోర్టల్ అమలులో వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ భూసంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించి 18 రాష్ట్రాల్లోని ఆర్వోఆర్ చట్టాలని పరిశీలించింది. భూ వివాదాల పరిష్కార కోసం రెవెన్యూ ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలన్నింటిని కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ ప్రభుత్వానికి సూచించింది. ధరణి పోర్టల్ బలోపేతం చేయాడానికి, సామాన్య ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుంది.

## ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులుగా యం.జయరాజ్

**- ప్రజల్లో ఎల్లప్పుడూ ఉండి నా జీవితం ఉన్నంతవరకు సేవ చేస్తాను**

**- ఎస్సి సెల్ అధ్యక్షులు యం.జయరాజ్**

**- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తాం**

**- పెబ్బేరు మండలం ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్**



వనపర్తి జిల్లా స్టాపర్ పెద్ది గారి రంజిత్ కుమార్ జూన్ 20 నిజం చెపుతాం వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ అసదుద్దీన్ ఓవైసీ,ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ ఆదేశాల అనుసారం పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులుగా పెబ్బేరు పట్టణానికి చెందిన మందాపురం జయరాజ్ ని నియమించడం జరిగింది.ఎస్సి సెల్ అధ్యక్షులు జయరాజ్ మాట్లాడుతూ అసదుద్దీన్ ఓవైసీని,మరియు పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ మరియు పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్న జయరాజు అయిన నన్ను నమ్మి నాకు పదవి బాధ్యతలు అప్పగించినదుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీ అందరికి ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి వారికి నా జీవితం ఉన్నంతవరకు సేవ చేస్తానని అన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ లు పంపిణీ

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,(నిజం న్యూస్)నాచారం డివిజన్లోని అన్నపూర్ణ కాలనీ వెస్లీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ లు పంపిణీ చేయడానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి పంపిణీ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మంచినీరు సరఫరా సరిగ్గా లేదని తెలియజేయడంతో తక్షణమే జలమండలి జనరల్ మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కరించమని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. అలాగే పాఠశాలలో ఒక టీచర్ కొరత ఉందని కోరడంతో ప్రైవేట్ టీచర్ ని కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేకర్,మల్లేష్ యాదవ్, మేకల ముత్యంరెడ్డి విట్టల్ యాదవ్ రామచందర్ దాసరి కర్ణ వేముల మారయ్య ప్రీతి రెడ్డి గుండు రమేష్ మక్తల్ శేఖర్ గౌడ్ అశు కట్ట బుచ్చన్న గౌడ్ దానం పాండు నాయక్ రామరాజు రాజిరెడ్డి అశోక్ యాదగిరి లడ్డు శివ వెంకట్ రెడ్డి చంద్రశేఖర్ అనిల్ %ఝుఅఓ% రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మెడిసిన్ విద్యార్థి చదువుకి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అందజేత,**

**- ఉప్పల్ నియోజకవర్గం లో సీటు సాధించిన పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అభినందించిన మంత్రి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్ )చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీకి చెందిన పెరపు నర్సింహం - దేవమని దంపతుల కుమారుడు ప్రశాంత్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 3 వ సంవత్సరం చదువుతున్నాడు.మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గ మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ఇంటింటి సర్వే ఈ వారాంతం లోగా పూర్తి కావాలి

**- సీజనల్ వ్యాధుల నివారణకు కార్యాచరణ ప్రణాళికా పకడ్బందీగా ఉండాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 20 జూన్ నిజం న్యూస్ : జిల్లాలోని ప్రతి ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్న తీరు సమస్యల పై చేపడుతున్న సర్వే ఈ వారాంతంలోగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారులు, ఎంపిఓ లను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఎంపీడీఓ లు, ఎంపీఒ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటికి సరిపడ స్వచ్ఛమైన తాగు నీరు అందుతుందా లేదా అన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్న ఇంటింటి సర్వే వేగవంతంగా చేసి వారాంతానికి పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీవోలు పంచాయతీ సెక్రెటరీలకు ఇచ్చినటువంటి లక్ష్యాలు మాత్రమే కాకుండా గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సర్వే పూర్తి అయిన గ్రామము నుండి పంచాయతీ సెక్రెటరీ ద్వారా నివేదిక అందజేయాలని సూచించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వాటిని నివారించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని మురుగు కాలువలను గుర్తించి అందులోని పుడుకుపోయిన మట్టి, చెత్తా చెదారాన్ని ముందుగా తొలగించాలని సూచించారు.అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అందులో భాగంగా అంగన్వాడి ఆశా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామంలో ఎక్కడ నీటి నిలువ లేకుండా శుభ్రం చేయించాలన్నారు. ప్లాస్టిక్ బాటిల్ లు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి ట్యాంకులు కూలర్లలో నీటి నిల్వలు ఉంటాయని వాటిని తొలగించడమే డ్రై డే అని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నెలలు ఉండే చోట గాంభూజియా చేపలు ఆయిల్ బాల్స్ వదలాలని అదేవిధంగా దోమల నివారణకు ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సూచించారు . ప్రతి నెలలో 1, 11, 21వ తేదీలలో మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించాల్సి ఉంటుందని అందులో భాగంగా రేపు 21వ తేదీన జిల్లాలోని ప్రతి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంక్ శుభ్రం చేయకముందు ఒక ఫోటో శుభ్రం చేశాక ఒక ఫోటో తీసి పంపించాలని ఆదేశించారు. అవసరమైన చోట అవసరమైన మేరకు ట్యాంక్ లలో ఆలం కలపడం, క్లోరినేషన్ చేయడం వంటివి చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎక్కడైనా పరిశుభ్రత లేకుండా వ్యాధులు ప్రభలితే అందుకు పంచాయతీ సెక్రెటరీలు బాధ్యత వహించాల్సి ఉంటుందనీ హెచ్చరించారు.ప్రతి గ్రామ పంచాయతి లో హాజరు రిజిస్టరు ఉండాలని అందులో మల్టీ వర్కర్ల సంతకాలు కచ్చితంగా ఉండాలన్నారు. రేపటినుండి తనతో సహా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈఓ, డిపిఓలు గ్రామాలలో ఆకస్మిక సందర్శనలు చేస్తారని తెలిపారు. జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డి.ఎల్.పి. ఒ రఘునాథ్ రెడ్డి, ఎంపీడీఓ లు, డి.పి. ఒ లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కు రైతు బీమా ఓచర్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 20(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండలం డి ఎన్ టి తండా కు చెందిన కేతావత్ శంకర్ నాయక్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించినదున. అతని భార్య కేతావత్ గుర్ర బాయి మాజీ ముఖ్యమంత్రి భా రా స పార్టీ అధ్యక్షులు కేసిఆర్ ప్రవేశ పెట్టిన పార్టీ సభ్యత్వం 2 లక్షల రూపాయల చెక్కును రైతు బీమా పథకం ద్వారా 5 లక్షల రూపాయల బ్యాంకు ఓచర్ ను గురువారంలి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇలాటి పథకం ఏ రాజకీయ పార్టీలో లేదు అన్నారు. మన పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీలోని ఏ కార్యకర్త అయిన ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ పథకం ద్వారా మన నియోజకవర్గంలో అనేకమంది కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. అలాగే పాస్ బుక్ కలిగిన ఏ ఒక్క రైతు చనిపోయిన వారి కుటుంబానికి అండగా ఉండడానికి 5 లక్షల రూపాయల రైతు బీమా సహాయం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి ఆ నియోజకవర్గ రైతులకు వారి కుటుంబాలకు చాలా మేలు చేకూరిందని తెలిపారు.వారితోపాటు మండల జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శేరి రామకృష్ణ, శేరి శ్రీనివాస్, డి ఎన్ టి తండా తాజా మాజీ సర్పంచ్ రవీందర్, కురుమ సంఘం తాలూకా ఉప అధ్యక్షులు మల్గొండ, గ్రామ పార్టీ అధ్యక్షులు నారాయణ నాయకులు హరినాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ గౌడ్, దస్తగిరి తదితరులు ఉన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత

**- కలెక్టర్**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం చెబుతాం):- నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్ లో ఉండకుండా వెంటదివెంట పరిష్కరించేందుకు చొరవ చూపాలని అన్నారు. కలెక్టర్ వెంట డిచ్పల్లి తహసీల్దార్ ప్రభాకర్, ఆర్.ఐ ప్రభురాజ్, సిబ్బంది ఉన్నారు.

## పెంచిన నిత్య అవసరం వస్తువులు ధరలు తగ్గించాలి ఐద్వా డిమాండ్




భద్రాచలం జూన్ 20 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిత్య అవసర వస్తువుల ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని మహిళలపై అధిక బారాలు పడుతున్నాయని దీనివలన మహిళలు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈరోజు చూస్తే కందిపప్పు ఒక కేజీ ?200 ,అలాగే టమాటాలు 100 రూపాయలు ఉన్నవి మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే కాదు మహిళలు బయటకు వెళ్లాలన్న ఉద్యోగాలు చేయాలన్న మహిళలకు భద్రత లేదు మహిళలకు అండగా ఉండాల్సిన భూపాల్ పల్లి ఎస్ఐ మహిళా కానిస్టేబుల్ పై అగత్యానికి పాలు పడ్డ ఎస్సైని ఉద్యోగం నుంచి తీసివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చీడపురుగులు ఎక్కడ ఉన్నా నిగా పెట్టి వాళ్లకు బుద్ధి చెప్పాలని మహిళలకు, యువతకు, చిన్నపిల్లలకు అండగా ఉండాలని ఐదవ పట్టణ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ లో సరిపోను డాక్టర్లు లేరు ముఖ్యంగా గైనకాలజిస్ట్ డాక్టర్స్ లేరు వెంటనే డాక్టర్స్ సిబ్బందిని భద్రాచలం ఏరియా హాస్పిటల్ వెంటనే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ ఏ సక్కుబాయి ,జీ రాధా ,టౌన్ కమిటీ సభ్యులు పుణ్యవతి, కే సుశీల ,ఎస్కే చోట అమ్మ ,సౌదామని, సరోజినీ ,వై పూర్ణిమ ,కనక శ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 23 నా జరుగు ఐఎస్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయండి




భద్రాచలం జూన్ 20 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం ముకుందాపురం గ్రామంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎస్ టి యు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో ఐ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు అరెళ్ళి కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విశ్వనాథ్, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి రాంసింగ్, జి ఎల్ బి కె ఎస్ నాయకుడు బి ఎన్ కాంతారావు, తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మూతి రాంబాబు, దుర్గ ప్రసాద్, సనప రాంబాబు లు పాల్గొన్నారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గానికి ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్స్ గా చేర్పించారు. దీని మూలంగా కార్మికులకు యూనియన్ పెట్టుకొనే హక్కు పోయింది. కార్మికులు ప్రశ్నించే హక్కు, పని గంటల పెంపు తదితర హక్కులను కోల్పోయారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులను తొలగిస్తూ ప్రభుత్వ రంగాలను కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పారు. రైల్వే, బ్యాంకింగ్, ఎల్ఐసి విమానయానం, రక్షణ విభాగం తదితర ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్ముతున్నారు. కొన్ని పరిశ్రమలను కాంట్రాక్టికరణ చేయడం ప్రైవేట్ సంస్థలకు అమ్మడానికి చూస్తున్నారు. మరల ఏన్.డి.ఏ కూటమితో అధికారంలోకి వచ్చి సింగరేణిలో ఆరు బ్లాకులను ఈ నెల 30న వేలం పాటకు పిలుపునిచ్చారు. దీని వెంటనే నిలిపివేయాలి. సింగరేణిలో ఓసి లు కాకుండా బావులను తవ్వి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలిప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు సంబంధించిన కొత్త జీవోలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విడుదల చేయాలని, బీడీ, రైస్ మిల్, టైల్స్, చేనేత తదితర పరిశ్రమల పైన జిఎస్టి భారాన్ని తగ్గించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎస్ టి యు) డిమాండ్ చేస్తుంది. వీటన్నిటి పైన ఉద్యమాలను నిర్వహించేందుకు ఈనెల 23న ఇల్లందులో రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకొని భవిష్యత్తు కార్యక్రమాన్నిరూపొందించుకోబోతుంది. కావున రాష్ట్ర కౌన్సిల్ ని ఐ ఎస్ టి యు శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలు తమ పూర్తి మద్దతు తెలియజేయాలని కోరుతున్నట్లు వాళ్ళు తెలిపారు.

## మండల వ్యాప్తంగా నులిపురుగుల టాబ్లెట్లు పంపిణీ




టేకులపల్లి జూన్ 20 (నిజం చెబుతాం)టేకులపల్లిమండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, అంగన్వాడీ సెంటర్లలో, కళాశాలల్లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ నులిపురుగుల నిర్మూలనకు మ్రింగించడం జరిగిందని గురువారం వైద్యులు తెలిపారు. టేకులపల్లి గవర్నమెంట్ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ మౌనిక, జిల్లా ఎన్ సిడిప్రోగ్రాం అధికారి డాక్టర్ మధు వరుణ్ మాట్లాడారు. ప్రతీ వ్యక్తీ వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి విద్యార్థులు అందరూ ఒకేసారి ఈ టాబ్లెట్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ మాట్లాడారు .పేగుల్లో చేరిన ఒక్కొక్క నులిపురుగు ,అక్కడ తిష్ట వేసి తీసుకున్న పోషకాహారాన్ని సంగ్రహిస్తూ ,రెండు లక్షల వరకు గుడ్లు పెడుతుందని, అవి మలము ద్వారా బహిరంగ ప్రదేశంలో మట్టిలో కలిసి ఆరోగ్యవంతులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాస్ , ఆర్ బిఎస్ కె.వైద్యుడు మున్వర్ అలీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జ పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, హెల్త్ సూపర్వైజర్లు నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జా విజయ ,ఏఎన్ఎంలు తరంగిణి, చంద్రకళ ,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్







బొనకల్ జూన్ .20 (నిజం చెబుతాం)బొనకల్ మండల వ్యాప్తంగా అన్ని. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడీ సెంటర్లలో, కళాశాలల్లో ఒక సంవత్సరం నుండి 18 సంవత్సరాల వయసు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్ నులిపురుగుల నిర్మూలనకు మ్రింగించడం జరిగిందని. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు. డాక్టర్ స్రవంతి తెలిపారు. బోనకల్ జడ్.పి.హెచ్.ఎస్ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైస్,ఎంపీపీ బానోత్ రమేష్ పిల్లలకు టాబ్లెట్ అందించారు, ఎమ్మార్వో పూన్నం చందర్, మాట్లాడారు. ప్రతీ వ్యక్తీ వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి విద్యార్థులు అందరూ ఈ టాబ్లెట్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. స్థానిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి మాట్లాడారు .పేగుల్లో చేరిన ఒక్కొక్క నులిపురుగు ,అక్కడ తిష్ట వేసి తీసుకున్న పోషకాహారాన్ని సంగ్రహిస్తూ ,రెండు లక్షల వరకు గుడ్లు పెడుతుందని, అవి మలము ద్వారా బహిరంగ ప్రదేశంలో మట్టిలో కలిసి ఆరోగ్యవంతులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు, మండల వ్యాప్తంగా 82% పూర్తయిందనే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు,అలాగే , డాక్టర్ స్రవంతి , హెల్త్ సూపర్వైజర్, శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ దానయ్య,ఏఎన్ఎంలు. ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**- మండలంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపన**





చింతకాని జూన్ 20(నిజం చెపుతాం న్యూస్):రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క నాగులవంచ గ్రామంలోని కోదండ రామచంద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం నాగులవంచ -పోలంపల్లి 5.50 కోట్లు.నాగులవంచ -తిమ్మినేనిపాలెం వయా సీతంపేట 6.75 కోట్లు, తిమ్మినేనిపాలెం-చిన్నమండవ-పోలంపల్లి 9 కోట్ల రూపాయల బి.టి రోడ్లకు శంకుస్థాపన చేసారు. మధిర నియోజకవర్గన్ని తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ముజాంమిల్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,నాయకులు కూరపాటి కిషోర్, ఆలస్యం బసవయ్య, ఆళ్ల శ్రీనివాసరావు, బద్రి కాసిం, కంచుమర్తి నరేష్ బాబు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- ఎక్కడ గ్రామ పంచాయతీ అభివృద్ధి సెక్రటరీ పై విరుచుకుపడ్డ బానోతు ఆర్మీ రవి బిఆర్ఎస్ నాయకుడు**





( నిజం చెపుతాం ) జూన్ 20 పాలేరు,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామంలో అభివృద్ధి కొరకు బి ఆర్ఎస్ నాయకుడు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మా ఊరి సెక్రటరీ కుమ్మక్కై గ్రామానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదుగతంలో మాజీ సర్పంచి చేసిన అభివృద్ధి బజార్లో ఉన్న చెత్తని ఎత్తటం డంపింగ్ లో పోయటం కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు సెక్రెటరీ చేసిన పనులు ఆ చెత్తని శుభ్రంగా కాలపెట్టటం తప్ప ఏమీ లేవు ఇవి అన్నింటినీ గమనించిన బిఆర్ఎస్ నాయకుడుగ్రామ అభివృద్ధి కొరకు పోరాడుదాం కలిసికట్టుగా బానోత్ ఆర్మీ రవి బి ఆర్ ఎస్ నాయకుడుగ్రామ అభివృద్ధి కొరకు ప్రజలకు అండగా ఉంటున్న నాయకుడు ప్రజా సేవకుడు ప్రజల మధ్యలో తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారిస్తున్న రవిగ్రామ ని పట్టించుకోవట్లేదని ఎక్కువగా వర్షాలు రాకపోవడం కారణంగా పట్టించుకోని గ్రామ సెక్రటరీఎస్సీ కాలనీ మెయిన్ బజార్ నుండి వర్షం పడ్డప్పుడు గుంటలో నీళ్లు ఆగి వరద నీళ్ల చెరువులో నీళ్లు ఆగినట్టుగా బజార్లో నీళ్లు ఆగడంతో వాటిని చూసి గ్రామం ఇలా ఉండకూడదని గ్రామ అభివృద్ధి కొరకు సుద్ధ వాగు తండా కి చెందిన బానోతు ఆర్మీ రవి తన సొంత డబ్బులతో బురద కాకో కుండా మట్టితోలి డోజర్ తో లెవెల్ చేసి గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానంటూ ఇకపై మీకు ఏ పని కావాలన్నా నేను చేస్తానంటూ ప్రజల్లో సంతోషాన్ని కలగజేశారు,

## విద్యార్థుల ఆరోగ్యమే దేశానికీ బంగారు భవిష్యత్తుకు పునాది

**- ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్.**



( నిజం చెపుతాం ) జూన్ 20 తిరుమలాయపాలెం,,తిరుమలాయపాలెం విద్యార్థుల ఆరోగ్యమే దేశ సంపదకు,దేశం బంగారు భవిష్యత్తుకు పునాది రాయి అని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. మండలంలోని %ఖ+దీఎ% పాఠశాలలో మండల వైద్యాశాఖ అధికారులు నులి పురుగుల నివారణ కై ఎర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గోని విద్యార్థులకు నులి పురుగుల మాత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారనీ, అరోగ్యకరమైన విద్యార్థులే అన్ని రంగాల్లో రణిస్తారనీ, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పాలేరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల్లో సకల వసతులు సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి, కస్తూరిబాయ్ పాఠశాల ప్రిన్సిపల్ కే రమా కుమారి వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



చింతకాని జూన్ 20 (నిజం చెపుతాం న్యూస్): మండలంలో అన్ని గ్రామాలలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి సెంటర్లు, కళాశాలలో ఒకటి నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు 400 ఎంజి పంపిణీ చేశారు. మండలంలోని మొత్తం పిల్లలు 6589 కి 6514 మందికి పంపిణీ చేశారు. మిగిలిన పిల్లలకు మా పప్ కార్యక్రమం ద్వారా ఈ నెల 27వ తారీఖున గుర్తించి పంపిణీ చేస్తామని కారమ మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని సీతంపేట ప్రభుత్వ పాఠశాలలో మండల వైద్యాధికారి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశాలు మరియు ఏఎన్ఎం లు మండలంలోని పిడిఎమ్ఓస్ సూపర్వైజర్లు వీరేందర్ కృష్ణారావు పండరీబాయి పాల్గొన్నారు.

## జిపి కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలి



టేకులపల్లి జూన్ 20 ( నిజం చెబుతాం న్యూస్ ) గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం టేకులపల్లి మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో రవీంద్రరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మూడు బిచ్చు , మండల కార్యదర్శి సరికొండ నాగేశ్వరరావు లు మాట్లాడారు. నిత్యం గ్రామాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం మూలంగా కార్మిక కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని ఆదివారం సెలవు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, కార్మికుల అందరికీ పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే అన్నాజీ ,కే ఎర్రయ్య, ప్రసాద్, బాలాజీ, మహేష్, యశోద ,తార్య ,లింగ, సంపత్, సురేష్ ,నెహ్రూ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితకుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**- మహిళలు కుట్టు మిషన్ శిక్షణలో నైపుణ్యం పొందాలి.**
**- దాన దర్మా ట్రస్ట్ చైర్మన్ గంటా రాద.**




భద్రాచలం జూన్ 20 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకరకగూడెం మహిళలు స్వయం ఉపాధి పొందెందుకు కుట్టుమిషన్ శిక్షణా కేంద్రంఎంతగానోదోహదపదుతుందనిదాన దర్మ ట్రస్ట్ చైర్మన్ గంట రాధా తెలిపారు.లఈ సందర్భంగా గంట రాదా మాట్లా డుతూ, కరకగూడెం మండలం లోని, ఎస్ సి, కాలనీలో దానదర్మాట్రస్ట్ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ పొందటం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదోక్కుకునే అవకాశం ఏర్పడుతుందని ఆమె తెలిపారు.ఈ ఉచిత 'కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వడ్లమాను శ్రీలక్ష్మి, ఆముదాల శ్యామల, శ్రీదేవి, సామ్రాజ్య%శీ%,నిట్ట శ్రీదేవి,గంట సామ్రాజ్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ అవాస్తవం



భద్రాచలం జూన్ 20 ( నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పర్మినెంట్ సెక్యూరిటీ సిబ్బందిపై ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ చేయడం జరిగింది దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం సోదర భావంతో అన్నదమ్ముల వలె కలుపుకొని ముందుకు పోతున్నాం కంపెనీ గైడ్లైన్స్ ప్రకారం సెక్యూరిటీ నిబంధనల ప్రకారం డ్యూటీ చేయవలసి ఉంటుంది ఏదో కొద్ది మందికి వారు కొన్ని సంవత్సరాల నుంచి చేస్తున్న పోస్టులకి పంపేయకుండా మార్చడం వల్ల దానిని మనసులో పెట్టుకొని మాపై రుద్దడం కరెక్ట్ కాదు ఏదైనా సమస్య ఉంటే ఏరియా సెక్యూరిటీ ఆఫీసు వద్దకు వచ్చి మాట్లాడుకోవాలి మీడియాకి ఎక్కి చేయడం వల్ల ప్రయోజనం ఉండదు సెక్యూరిటీ యొక్క ప్రతిష్ట దెబ్బతీసిన వారవుతారు అని తెలిపారు.

## కుంకుడు చెట్ల గుంపు అంగన్వాడి కేంద్రం లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 20(నిజం చెపుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం కుంకుడు చెట్ల గుంపు అంగన్వాడి కేంద్రంలో ఆశ వర్కర్ టి , కుమారి నిర్వహించారు. 1 నుంచి రెండేళ్లలోపు పిల్లలకు సగం మాత్రను పొడిగా చేసి స్పూన్ నీటిలో, 2 నుంచి మూడేళ్లలోపు పిల్లలకు ఒక మాత్రను పొడి చేసి ఒక స్పూన్ నీటిలో కరిగించి వేస్తున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల తల్లిదండ్రులందరూ పిల్లలకి తప్పకుండా నలుపురుగుల మందులు వహించాలని తద్వారా పిల్లల్లో బలహీనత లేకుండా మంచి ఆరోగ్యంతో పెరుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె, సమలత , స్వప్న, రెహానా, పిల్లల తల్లులందరు పాల్గొన్నారు.

# కార్యాలయ ప్రతిష్ట పెంచే విధంగా సిబ్బంది జవాబుదారీతనంతో పని చేయాలి



రామగుండం జూన్ 20, నిజం చెపుతాము, తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: కార్యాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరూ.. ప్రతిష్ట పెంచే విధంగా జవాబుదారీతనంతో పనిచేయాలని, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ సూచించారు. బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమయ పాలన పాటిస్తూ... ప్రజాపాలన ధరఖాస్తులు , వివిధ సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి విచ్చేసే వారితో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ వెంటనే స్పందించి సేవలందించాలని అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు , నల్లా బిల్లుల వసూళ్లు పెంచాలని అన్నారు. వర్షా కాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. నగరంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా పర్యవేక్షించాలని అన్నారు . ప్రభుత్వ ఆదేశాల మేరకు పని స్థలాల్లో మహిళల రక్షణ కొరకు మహిళా ఉద్యోగుల కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ. చిన్నారావు , అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , సెక్రెటరీ రాజు , ఎ సి పి శ్రీనివాస రావు , సూపరింటెండెంట్ మనోహర్ , అక్కౌంట్స్ ఆఫీసర్ అర్చన సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలి

**- మున్సిపల్ కమిషనర్**

రామగుండం జూన్ 20, నిజం చెపుతాం )పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,వ్యాపార సంస్థల యజమానులు అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ రుసు%శీ%లు వెంటనే చెల్లించి, సహకరించాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్, శ్రీకాంత్ ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అనగా 2024-25 కు సంబందించి ట్రేడ్ లైసెన్స్ రుసు%శీ% చెల్లించే గడువు గత మార్చి నెలతో ముగిసిపోయిన నేపథ్యంలో.. ప్రస్తుతం 25 శాతం పెనాల్టీ తో వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పెనాల్టీ జూలై 1 నుండి 50 శాతానికి పెరుగుతుందని అన్నారు. కావున త్వరపడి స్థానిక వ్యాపార సంస్థల యజమానులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వెంటనే చెల్లించి ,ఆర్థిక భారం తగ్గించుకోవాలని సూచించారు.

# మంగపేట నూతన యస్ఐ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- శాలువా తో సత్కరించిన మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**



మంగపేట జూన్ 20 (నిజాం న్యూస్) మంగపేట పోలీస్ స్టేషన్ కు నూతన యస్ ఐ గా బాధ్యతలు తీసుకున్న ఎస్సై టివిఆర్ సూరిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ..ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గంగెర్ల రాజారత్నం, యస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిగొండ కాంతారావు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటబోయిన నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్,మండల కార్యదర్శి ఏంపల్లి సమ్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా, మండల సీనియర్ నాయకులు..పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రంగారి సురేష్, చందర్లపాటి శ్రీనువాస్, తాతినేని హరికృష్ణ, బసరికాని హరికృష్ణ, బోడ బొర్రయ్య, శానం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో భారీ యంత్రాలు, రక్షణ పై సమావేశం




రామగుండం జూన్ 20, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియాలోని, సింగరేణిలో కోట్ల రూపాయల విలువైన భారీ యంత్రాల, బొగ్గు రవాణాలో కీలక పాత్ర పోషిస్తున్న కో ల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ పనితీరు ,రక్షణ అంశాలపై, అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని భారత బొగ్గు గనుల భద్రతా విభాగం అధికారి సుధీర్ , గణపత్ రావు సూచించారు. రామగుండం ఆర్జీ- 2 ఎన్ సి ఓ ఏ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యంత్రాల పనితీరు రక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిఎం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలను పరిష్కరించాలి

- ● జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కోరిన బోడ రమేష్ నాయక్
- ● గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలి.
- ● మెడికల్ కాలేజీ గిరిజన భూ బాధితులకు న్యాయంచేయాలి.
- ● భూ కబ్జాలకు పాల్పడిన మాజీ ప్రజా ప్రతినిధులు వారి బినామీలపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. బిఅవినీతి అక్రమాలకు పాల్పడుతు గిరిజన ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్న డీఈఓ రామారావును సస్పెండ్ చేయాలి.
- ● మహబూబాబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలి.
- ● ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రణ చేయాలి.
- ● పర్మిషన్ లేనివిద్యాసంస్థలను రద్దు చేయాలి.
- ● బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కులపోరాటసమితిజిల్లా అధ్యక్షుడు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో గురువారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి జిల్లాలోని వివిధ సమస్యలపై మెమోరం సమర్పించిన లంబాడి హక్కుల పోరాట స మితి సంఘ సభ్యులు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, మహబూబాబాద్ అతి పెద్ద గిరిజన జిల్లా. ఈ గిరిజన జిల్లాలో ఉన్న గిరిజనులు గత ప్రభుత్వ అవినీతి అక్రమాల పరిపాలన వలన గిరిజన ప్రజలు చాలా ఇబ్బందులకు గురై అనేక నష్టాల పాలైనారు. మహబూబాద్ జిల్లాలో ఉన్న అధిక శాతం గిరిజనుల ప్రభుత్వ భూములను ప్రభుత్వ కార్యాలయాల పేరుతోనే మెడికల్ కాలేజ్ పేరుతో సర్వేనెంబర్ 551 లో సుమారు 70 ఎకరాల భూమిని మాజీ ప్రజా ప్రతినిధులు వారి బినామీల పేరుతో ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారు. ఈ భూముల విషయంలో గిరిజన లంబాడి ప్రజలు హైకోర్టు చుట్టూ తిరుగుతూ ఉన్న కూడా వారికి న్యాయం జరగడం లేదు. మహబూబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కనగల పెట్రోల్ బంక్ దాని పక్కనే గల ప్రభుత్వ స్థలం అయిన సర్వేనెంబర్ 551 గల భూమిని అక్రమంగా ఆక్రమించుకుని 429 వేరే సర్వే నెంబర్ తో గృహ నిర్మాణ అనుమతులు పొంది అక్రమ ఇండ్ల నిర్మాణం నిర్మించుకుని 80 లక్షల నుండి కోటి రూపాయలకు అమ్ముకొని కోట్ల రూపాయలు దండుకున్నారు .ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ను జిల్లా సర్వే అధికారులను సర్వే చేయాలని పదుల సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చినా కూడా ఇచ్చే కమీషన్లకు ఆశపడి సర్వే చేయడంలేదు.మహబూబాబాద్ మున్సిపాలిటీ అనంతరం రెవిన్యూ శివాలలోగల సర్వే నెంబర్ 163 వాటి బై నెంబర్లలో స్మృతి వనం కోసం కేటాయించిన దాదాపు 40 ఎకరాల భూమిని గత ప్రతినిధులు వారి బినామీలు కబ్జా చేసుకున్నారు. అదేవిధంగా నెల్లికుదురు మండలం నరసింహులగూడెం శివారులో గల భూమి సర్వే నెంబర్ 172 లో సుమారు 70 ఎకరాల భూమిని అక్రమంగా చేసుకున్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల అండదండలతోటి భూ కబ్జాదారులు శనిగపురం రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 275,278,279 లలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన సుమారు 40 ఎకరాల వారసత్వ పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు నిర్మించుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కానీ మునిసిపాలిటీ డిపార్ట్మెంట్ వారు కానీ ఏమాత్రం స్పందించడం లేదు. భూ కబ్జాదారులు చేసుకుందాం భూములకు సంబంధించిన సర్వేనెంబర్ గల భూములు కోర్టు కేసులలో ఉండి కూడా వారికి గృహ నిర్మాణ అనుమతులు ఇస్తారు. కానీ అదే సర్వే నెంబర్లలో భూక్య శ్రీను వారి కుటుంబ సభ్యులకు మాత్రం గృహ నిర్మాణ అనుమతులు రద్దు చేస్తారు. భూ కబ్జా దారులకు ఒక న్యాయం భూక్య శ్రీను కుటుంబ సభ్యులకు ఒక న్యాయమా అని అన్నారు. ఆ మున్సిపాలిటీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న కూడా బాధితులకు న్యాయం జరగడం లేదు. అదేవిధంగా మహబూబాద్ గిరిజన జిల్లాలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన ఉద్యోగులకు పట్ల జాతి వివక్ష చూపుతూ వారిని వీధుల నుండి తొలగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును సస్పెండ్ చేసి తొలగించిన గిరిజన ఉద్యోగులను తిరిగి విధులలోకి తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మహబూబాద్ జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలతో చేతులు కలుపుకొని వారు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి సృజన జిల్లాలో విద్యాభివృద్ధి చెందకుండా చేస్తున్నారు. అదే విధంగా బయ్యారం మండలం గండంపల్లి లో అక్షర పబ్లిక్ స్కూల్లో ఎటువంటి అనుభవం విద్యార్హత లేని ఉపాధ్యాయులతో పాఠశాలలను నడిపిస్తున్న సరైన తరగతి గదులు లేని పాఠశాలను నడిపిస్తూ ఎటువంటి పర్మిట్ లేని స్కూల్ బస్సులు వాహనాలు నడిపిస్తూ వేరే జిల్లా శ్రీ చైతన్య సూర్యాపేట కు చెందిన స్కూల్ బస్సులను అక్షర పబ్లిక్ స్కూల్ యాజమాన్యం నడిపిస్తున్నారు.అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో వండర్ కిడ్స్ తో పాటు అనేక అనుమతి లేని పాఠశాలలను గత ఐదు సంవత్సరాల నుండి నడిపిస్తున్న కూడా వారిచ్చే మామూళ్లకు ఆశపడి పర్యవేక్షణ చేయడం లేదు అని అన్నారు డీఈఓ ను సస్పెండ్ చేస్తూ గిరిజన భూములను కబ్జా చేస్తున్న మాజీ ప్రజాప్రజనులపై వారి బినామీలపై భూ ఆక్రమణదారులపై అట్రాసిటీ క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోత్ అనసూర్య, రాధా, పద్మ, మంగ భూక్య శీను కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గనుల వేలం పాటలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి పాల్గొనకూడదు




రామగుండం జూన్ 20, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రం,మైనింగ్ సెక్టార్ లోని గనుల వేలంలో సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం గనుల వేలంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటుందని ప్రకటించడాన్ని వ్యతిరేకించండి.రియాజ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి హెచ్ ఎం ఎస్, ఐ కృష్ణ , టీ జీ ఎల్ బి కే ఎస్-ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి, నేరటి రాజన్న టీఎస్ యుఎస్, జి.రాములు ఏ ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు.సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సంయుక్త ప్రకటన ఈరోజు గోదావరిఖని హెచ్ఎంఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సింగరేణి, సింగరేణి సంస్థ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ వేళలో.. పాల్గొనకూడదని ఐక్య వేదిక సంఘాల భేటీలో కార్మిక సంఘాలు తమ నిరసనను తెలియజేశాయి. తేదీ 21- 6-24న సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని, ఈ సమావేశంలో కార్మిక సంఘాలు సింగరేణిలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు నాలుగు బొగ్గు బ్లాక్ ల వేలంలో నాటి ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం వేలంలో పాల్గొంటామని ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ.. కార్మిక వర్గంతో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయం తీసుకోబోతున్నామని ఐక్య కార్మిక సంఘాల వేదిక కన్వీనర్, రియాజ్ అహ్మద్ తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం(ఐ ఎఫ్ టి యు) ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ, టి ఎస్ యు ఎస్ రాష్ట్ర నాయకులు నేరటి రాజన్న, ఏ ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు జి రాములు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆక్షేపించారు. తక్షణమే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ఏ విధానమైతే అమలు జరుగుతుందో తెలంగాణలో కూడా అదే జరగాలని దానికి కావలసిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.కేంద్రం మైనింగ్ పాలసీ తీసుకువచ్చి గనులను ప్రైవేటుకరించి కార్పొరేట్ శక్తులకు కేంద్రంలో ని ఎన్డీఏ బిజెపి ప్రభుత్వాలు అప్పజెప్పడాన్ని 10 సంవత్సరాల నుండి చూస్తున్నామన్నారు. దేశంలోని సహజ వనరులు దేశ సంపదను ప్రజలకు చెందకుండా నూతన మైనింగ్ పాలసీ తీసుకువచ్చి వేలం ద్వారా... కట్టబెడుతున్నారనీ అన్నారు. మన రాష్ట్రంలో 2015 లో మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ అమల్లోకి వచ్చింది. అప్పటినుండి దేశవ్యాప్తంగా 354.మినరల్ మేజర్ బ్లాకులను వేలం వేశారనారు. గడచిన తొమ్మిదేళ్లలో ఏ ఒక్క గనిని వేలం వేయలేదని ఈ ప్రక్రియలో రాష్ట్రం విఫలమైతే తామే వేలం చేపడతామని కేంద్రం రాష్ట్రాన్ని హెచ్చరిస్తుందనీ అన్నారు. ఇప్పటికే కోల్ ఇండియాలో అనేక బ్లాకులను సింగరేణిలో నాలుగు బ్లాకులను వేలంలోకి తీసుక వచ్చారనీ అన్నారు.ఈ ప్రైవేటీకరణను కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వేలం విధానాన్ని వ్యతిరేకించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం హెచ్చరికలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతో, కలిసి తిప్పి కొట్టాలని కోరుతున్నాం. సింగరేణిలోని కార్మిక సంఘాలు ఇతర మైనింగ్ సెక్టార్లలో కార్మికులు కార్మిక సంఘాలు ఉద్యమబాట పట్టాలని కేంద్రానికి సరైన సమాధానం చెప్పాలని పిలుపునిస్తున్నాం.

**సింగరేణి ఐక్య సంఘాల వేదిక ..**

**1) రియాజ్ అహ్మద్ హెచ్ ఎం ఎస్, ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు**
**2) ఐ క్రిష్ణ ప్రధాన కార్యదర్శి ,టి జి ఎల్ బి కే ఎస్ -ఐ ఎఫ్ టి యు**
**3) నీరటి రాజన్న, టి ఎస్ యు ఎస్ రాష్ట్ర నాయకులు**
**4) జి రాములు ఏ ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు.**

# నులిపురుగులను నివారనకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**- డాక్టర్ బి కళావతి భాయి, జిల్లా వైద్య ఆరోగ్య-శాఖ అధికారి.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం న్యూస్) జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు డి వార్మింగ్ మాత్రల పంపిణీ నీ డాక్టర్, బి కళావతి భాయి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలోని చిన్నారులు నులిపురుగులను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని, ఏడాది నుండి 19 ఏళ్ల వయసు లోపు పిల్లలందరికీ ఈ మాత్రలు ఇవ్వడం జరిగిందని, ఇది పిల్లలకు ఎదుగుదలకు దోహదం చేచేస్తాయని, జిల్లాలో దాదాపు 1,74,240 మంది పిల్లలకి ఇవ్వడం జరుగుతుందని ఈరోజు వేసుకొని పిల్లలకు 27 వ తేదీన వేసేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా పిల్లలందరికీ ఏడాదికి రెండు సార్లు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నామని, పిల్లల్లో ఉన్న నులిపురుగులను ఈ మాత్ర నివారిస్తుందని, ఏడాది నుంచి రెండేళ్ల వయస్సు గల పిల్లల కు 200 ఎంజి , సగం మాత్ర,నీటిలో కలిపి త్రాగించాలని , మూడేళ్ల నుండి 19 వయస్సు గల పిల్లలకు 400ఎంజి మొత్తం మాత్ర నమిలి మింగాలని కోరుతూ,వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, అన్ని సంక్షేమ హాస్టల్స్, కళాశాలలో , అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,సబ్ సెంటర్లలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్ర వేసుకున్న కొందరు, పిల్లలకు వాంతులు, వికారం,కలిగితే వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యులకు సమాచారం అందించాలని,అనారోగ్యంతో ఉన్న పిల్లలకు, మాత్రలు వేయవద్దని,అలాగే బలవంతం చేయవద్దని, సూచించడం జరిగింది. ముఖ్యంగా నులి పురుగులు ఉన్న పిల్లల్లో ఎదుగుదల లోపం ఉంటుందని నులిపురుగులు ఏర్పడితే నీరసంగా ఉంటారని చదువులో ఏకాగ్రత కోల్పోతారని, రాత్రిపూట నిద్ర లేకుండా నులిపురుగులు ఇబ్బంది పెడతాయని, పిల్లల్లో కడుపునొప్పికి నులిపురుగులు దారితీస్తాయని, మలబద్ధకం ఏర్పడుతుందని పేర్కొనడం జరిగింది. కావున తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ వరలక్ష్మి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, కె.వి.రాజు,పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, హెచ్ ఈ ఓ రామకృష్ణ, ఎం.ఎల్. హెచ్. పి.దీపిక, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్లు,ఆరోగ్య కార్యకర్త అరుణ,రాజేందర్, రేణుక పద్మ ఆశా కార్యకర్తలు, స్కూల్ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గిరిజన ఉపాధ్యా యులకు ప్రమోషన్ లలో అన్యాయం

**- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటో హుస్సేన్ నాయక్ కు విజ్ఞాపన పత్రం.**

**- టీజీయూఎస్ జిల్లా నాయకులు బానోతు లచ్చిరాం నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (నిజం న్యూస్)అ డోకసే విధా నాన్ని రద్దు(జీవో నెంబర్ 2) చేయడంలో రోస్టర్ విధానం లో తప్పులు దొర్లడం వల్ల ఎస్సీ ఎస్టీ సీనియర్ ఉపాధ్యా య గత 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రమోషన్లలో అన్యాయం జరిగిందని టీజీయూఎస్ సంఘం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కు గురువారం విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు మాట్లాడుతూ, ఇంగ్లీష్, బయో సైన్స్, మ్యాచ్, సోషల్. ఎల్ ఎఫ్ ఎల్, హెడ్మాస్టర్ ఒక్క పోస్టు కూడా ఎస్టీకి రిజర్వేషన్లు కేటాయించకపోవడం తీరని అన్యాయం జరిగిన విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా నాయకులు బానోతు లచ్చిరాం నాయక్, మాలోతు బాల్య నాయక్ మాలి శ్రీనివాస్ బానోతు శంకర్ రతన్ సింగ్ బద్రు నాయక్ భూక్య నాయక్ రాజేష్ నాయక్ గూడూరు మండల %శీ% ధర్మానాయక్ గిరిజన ఉపాధ్యా యులు శంకర్ నాయక్ బయ్యారం మండలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

**- జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్20, (నిజం న్యూస్) షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన అధికారులతో కలిసి నిర్వహించిన సమావేశంలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకై అధికారులు కృషి చేయాలని, షెడ్యూల్డ్ కులాల సాంఘిక - ఆర్థిక అభివృద్ధికి వివిధ ప్రణాళికల రూపకల్పనకు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందేవిధంగా చూడాలని అన్నారు. ఈ కమిషన్‌కు ఏదైనా కేసును విచారించే విషయంలో సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయని, ఏ చిన్న సమస్యను అయినా నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. అధికారులు తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యపై స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని అన్నారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలో చదువుకునే విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. వారు ఉన్నతంగా చదివి మంచి స్థాయిలో ఉండే విధంగా వారికి కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు సమయానికి అందేలా అధికారులు చూడాలని అన్నారు. అందుకు కమిషన్ తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎక్కడ కూడా హక్కుల ఉల్లంఘన జరుగకుండా చూడాలని పోలీసు వారికి సూచించారు.అనంతరం వివిధ సమస్యలపై వచ్చిన జిల్లాలోని పలు మండలాల భాదితుల వివరాలు అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డేఒ లో అలివేలు, నరసింహారావు ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. ఎర్రయ్య, డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ అంబరీష్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డుకు హద్దులు ఏర్పాటు చేయాలి



మాడ్గుల జూన్ 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ నుండి రెడ్డిపురం, గంగ్య నగర్ తాండ ,చౌట కుంట తాండ,నర్సంపల్లి,ఆర్కపల్లి వెళ్ళే రహదారిని కొంతమంది సమీపంలోని రైతులు రోడ్డుకు ఇటువైపు అటువైపు తమ ఇష్టానుసారంగా రోడ్డును తవ్వి వ్యవసాయ పొలంగా మార్చుకుంట్టు ఇరుకు రోడ్డులుగా మారుస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుకు హద్దులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి విద్యుత్ ఉద్యోగుల ఆర్థిక సహాయం



చేవెళ్ల, జూన్20 (నిజం న్యూస్) : చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి 22 అర్ధరాత్రిన దారుణ హత్యకు గురైన తోటి ఉద్యోగి హర్యానాయక్ కుటుంబానికి విద్యుత్ ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. ఈమేరకు బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద హర్యానాయక్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల నగదును అందజేశారు. చేవెళ్ల ఏడీ స్వామి నాయక్, ఏఈ జానీ మోహినోద్దీన్, మోహినాబాద్ ఏఈ హము, 1104 విద్యుత్ యూనియన్ రిజనల్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, 1104 ఇబ్రహీంబాగ్ డివిజన్ యూనియన్ సభ్యులు, తదితరులు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( సీఈఓ) ఎవరో ?



మాడ్గుల జూన్ 20 (నిజం చెపుతాం):మాడ్గుల మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సీఈఓ) ఎవరో తెలియక మండల రైతన్నలు నాన ఇబ్బందులు పడుతున్నట్టు మండల రైతన్నలు గత కొన్ని నెలల నుండి ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై గత కొన్ని నెలలుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఎవరో తెలియక మండల రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై దాదాపు నెలరోజులు గడుస్తున్న సహకార సంఘంలో రైతన్నలకు అందించవలసిన ఎరువులు,పంట రుణాలు,విత్తనాలు, వివిధ రకాల రుణాలు పొందాలంటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో ఎవరిని సంప్రదించాలో రైతన్నలకు తెలియక అయోమయానికి గురవుతున్నట్లు మండల రైతన్నలు గత కొన్ని నెలల నుండి ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు సమాధానం ఇస్తారా,మాడ్గుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం సమాధానం ఇస్తారా మండల రైతన్నల ముందుకు మరొ కథనంతో.

## శేర్లింగంపల్లి నియోజకవర్గ పలు సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం



శేరిలింగంపల్లి :- 20 జూన్ ( నిజాం న్యూస్ ) నియోజకవర్గ సమస్యలపై శేరిలింగంపల్లి సర్కిల్-20 డిప్యూటీ కమిషనర్ గారిని కలిసి రానున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని నాలాలను, కల్వర్ట్స్, చెరువు శుభ్రపరచి కాలనీలు, బస్తీలు నీట ముడగకుండా తీసుకోవాల్సిన చర్యలు అంతేకాకుండా అంజయ్య నగర్, నగర్ సిద్ధిక్ నగర్ బస్తీలలో ప్రభుత్వ భూములలో వేలుస్తున్న అక్రమ కట్టడాలను నియంత్రించడం కోసం, మధ్యంతరంగా ఆగిపోయిన బోటానికల్ గార్డెన్ నుండి మసీద్ బండ సర్కిల్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డు విస్తరణ పనుల గురించి కమిషనర్ గారిని అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై ఆక్రమంగా షెడ్లను నిర్మించి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన దుకాణాలపై తక్షణమే చర్య తీసుకోవాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, చందు ,బసవయ్య తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు విస్తరణ పనులు చేపట్టండి

**- రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి**



చేవెళ్ల, జూన్20 (నిజం న్యూస్) : హైదరాబాద్ - బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రహదారి విస్తరణ పనులను త్వరగా చేపట్టాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనూ×%) రీజనల్ మేనేజర్ నాగేశ్వర్ రావును కలిసి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి కోరారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఫోర్ లైన్ రోడ్డు ఐదు సంవత్సరాల క్రితం మంజూరు అయినప్పటికీ ఇప్పటివరకు ఏలాంటి పనులు మొదలుపెట్టలేదని, దీనివల్ల హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని, ఇది బాధాకరమని అన్నారు. రోడ్డు విస్తరణ చేపడితే చాలావరకు ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అదేవిధంగా ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. కారణాలు ఏమైనా అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టంలో జరుగుతున్న జాప్యం వల్ల నిత్యం ట్రాఫిక్ అంతరాయాలు ఎదుర్కొనక తప్పడం లేదని, ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పక తప్పడం లేదన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రీజనల్ మేనేజర్ నాగేశ్వర్ రావు త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## సిల్క్ టియం లేజర్ విజన్ కరెక్షన్ టెక్నాలజీని అందిస్తోన్న మెడివిజన్ ఐ కేర్ సెంటర్






గండిపేట్, జూన్ 20 (నిజం చెపుతాం): ప్రముఖ నేత్ర సంరక్షణ సంస్థ అయిన మెడివిజన్ ఐ కేర్ సెంటర్, లేజర్ విజన్ కరెక్షన్‌లో అత్యాధునిక ఆవిష్కరణ అయిన సిల్క్ టియం (స్మూత్ ఇన్‌సిషన్ లెంటిక్యూల్ కెరాటోమైల్యూసిస్) టెక్నాలజీని ఆవిష్కరించడం గొప్ప విషయమని డాక్టర్ రూప కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మాసబ్ ట్యాంకులోని మెడివిజన్ ఐ కేర్ సెంటర్లో సిల్క్ టీఎం లెజర్ విజన్ కరెక్షన్ టెక్నాలజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఇన్‌స్టాలేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రోగులకు అధునాతన నేత్ర సంరక్షణను విస్తరిస్తుందని, మయోపియా, ఆస్టిగ్మాటిజం సమస్యలతో బాధపడుతున్న రోగులకు జాన్సన్ అండ్ జాన్సన్ నుండి అధునాతన ఎలీట లేజర్ సిస్టమ్‌ను ఉపయోగించి దృష్టి సంరక్షణ ప్రమాణాలను పెంచడం మెడివిజన్ ఐ కేర్ సెంటర్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మెడివిజన్ ఐ కేర్ సెంటర్‌లో సిల్క్ టీఎం టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావటం అనేది రిఫ్రాక్టీవ్ ఐ కేర్ రంగంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుందని అన్నారు. వ్యాధి భారం, మారుతున్న వినియోగదారుల ప్రవర్తన, భారతదేశంలో వినూత్నమైన సిల్క్ టీం సాంకేతికత యొక్క ప్రయోజనాల గురించి చర్చించారు. సిల్క టీం యొక్క ముఖ్య ప్రయోజనాల్లో ఒకటి దాని ఫ్లాప్‌లెస్, పెయిన్‌లెస్, బ్లేడ్‌లెస్ విధానం, సాంప్రదాయ లేసిక్ విధానాలతో పోలిస్తే వేగంగా నయం కావటం , పొడి కళ్ళ లక్షణాలు తగ్గటం, బలమైన కార్నియాలతో సహా రోగులకు అనేక ప్రయోజనాలను కలిగిస్తాయని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ డాక్టర్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ "అద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్‌లు లేకుండా జీవించాలనుకునే వారికి హైదరాబాద్‌లో సిల్క్ టియం టెక్నాలజీ పరిచయం ఒక విప్లవాత్మక పురోగతి సూచిస్తుందన్నారు. తదుపరి తరం లేజర్ విధానం సాటిలేని ఖచ్చితత్వం, భద్రతను అందిస్తుందని, ప్రభావవంతమైన దృశ్య ఫలితాలను నిర్ధారిస్తుందని తెలిపారు. కమ్యూనిటీకి స్పష్టమైన, సహజమైన దృష్టిని అందించటంలో సహాయ పడాలనే మా మిషన్‌లో గణనీయమైన ముందడుగు వేస్తూ, మా రోగులకు సిల్క్ టి ఎం ని అందించడానికి సంతోషిస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్న.

## ఆరోగ్యావంతమైన పిల్లల కోసం ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించండి

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**





జూన్ 20 శేరిలింగంపల్లి (నిజాం న్యూస్):-శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమీషనర్,ఆరోగ్య %డ% కుటుంబ సంక్షేమశాఖ మరియు మిషన్ డైరెక్టర్, ఎన్ హెచ్ ఎం,తెలంగాణ వారు నిర్వహించినటువంటి జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ ని ఘన స్వాగతం పలికారు. విద్యార్థి, విద్యార్థినులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ ని వేశారు. అనంతరం ఉచిత నోట్ బుక్స్,స్కూల్ యూనిఫార్మ్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,విద్యార్థిని విద్యార్థులను ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఆరోగ్యమే మహాభాగ్యము అని ఆరోగ్యవంతమైన భారత దేశాన్ని మనం తయారు చేయాలని ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1-19 సం.ల వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని కోరడం జరిగింది. నులిపురుగుల సంక్రమణ వ్యాప్తిని నియంత్రించడానికి ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే త్రాగుట,ఆహారంపై మూత ఉంచుట,పండ్లను కాయగూరలను శుభ్రమైన నీటితో కడుగుట, భోజనం చేసేముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోనుట,మీ పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నట్లయితే అరగ్యంగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ఇంచార్జి హెచ్ ఎం భాస్కర్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందర్, సి హెచ్ ఓ చిలివేరి స్వామి, హెచ్ ఈ బలరాం,సబ్ యూనిటీ ఆఫీసర్ శ్రీనివాస్, జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి,శివ కుమార్,కరుణ,గోపాల్,చంద్ర ప్రకాష్ రెడ్డి,బలరాం,మహేందర్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,ఆశ వర్కర్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవేయే లయన్స్ లక్ష్యం

**- కరుణాకర్ గౌడ్**




సమాజంలో అవసరం వారికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు. గురువారం 320 డి లయన్స్ డిస్ట్రిక్ట్ పరిదిలోని జోన్ చైర్మెన్లతో ఇంజనీర్స్ ఏన్ క్లేవ్ లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా %జీబశ్రీఎ% 1 2024 నుండి సంవత్సరం వరకు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. లయన్స్ క్లబ్ సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేస్తామని జోన్ చైర్మెన్లు తిలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్, శేఖర్ గౌడ్, వెంకటేశ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మోడల్ స్కూల్ లో తాత్కాలిక పద్ధతిలో గంటల ప్రతిపాదికన బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ధనుంజయ్.**



మహేశ్వరం, జూన్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం మండల పరిధిలో గల మహేశ్వరం మోడల్ స్కూల్ మరియు కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో గంటలో ప్రాతిపదికన బోధన చేయుటకు ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత,అనుభవం మరియు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ బి.ధనుంజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు: టీజీటీ హింది,పీజీటీ మ్యాథ్స్ పిజిటి ఫిజిక్స్, పిజిటీ ఇంగ్లీష్ మరియు పిజిటి కామర్స్ సబ్జెక్టుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. టీజీటీ పోస్టుల కొరకు డిగ్రీ మరియు బి.ఎడ్ అర్హత కలిగి ఉండాలని మరియు పీజీటీ పోస్టుల కొరకు సంబంధిత సబ్జెక్టులో పీజీ మరియు బీఈడీ ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అప్లికేషన్లను ఈనెల 22వ తేదీలోగా కళాశాలలో ఇవ్వవలసిందిగా తెలిపారు. మరిన్ని వివరాలకు 9849746567,9603150011 నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

## గుడిమల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

**- పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయించండి: దేవర వంశీ**



గండిపేట్, జూన్ 20 (నిజం చెపుతాం): జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని గుడిమల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భాజపా నాయకుడు దేవర వంశీ నులిపురుగుల టాబ్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 19 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ శ్రీకాంత్, సుధాకర్, రాధాకృష్ణ, సందేశ్, అనిల్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి



చేవెళ్ల, జూన్20 (నిజం న్యూస్) :ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని డీలర్లకు ఏడీఏ రమాదేవి సూచించారు. గురువారం టాస్క్ ఫోర్స్ బృందంలో భాగంగా ఏడీఏ చంద్రశేఖర్, ఏడీఏ(సీడ్ సర్టిఫికేషన్) శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఆఫీసర్ రవీందర్ రెడ్డిలతో కలిసి చేవెళ్ల మండల కేంద్రంలోని తిరుమల సీడ్స్, సాయినాథ్ సీడ్స్, మన గ్రోమర్ దుకాణాలల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, లైసెన్స్‌లు, ఎరువులను పరిశీలన చేశారు. కల్తీ మందులను విక్రయించొద్దని దుకాణదారులకు సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల ఏవో తులసి, విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**






మహేశ్వరం, జూన్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ సునీత ఆంధ్యా నాయక్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పేదలకు ఎంతో వరమని అన్నారు. ప్రజలు కల్యాణ లక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మహేశ్వరం, తుక్కుగూడ ప్రాంతాలకు చెందిన 148 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు రూపాయల ఒక లక్ష ఒక తులం బంగారం అందిస్తామని చెప్పి నేడు మాట తప్పడం జరిగిందని ఆమె అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ హామీని నిలబెట్టుకోవాలని ఆమె సూచించారు. ప్రజాసేవలో రాజకీయాలకతీతంగా ముందుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎంపీ ఓ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు సుదర్శన్ యాదవ్, హనుమ గల చంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆది ల్ అలీ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, మంత్రి రాజేష్, వర్కల యాదగిరి గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్లు పోల్కాం బాలయ్య, కడమోని ప్రభాకర్ మాజీ సర్పంచ్ ఆనందం కౌన్సిలర్లు రెడ్డిగల్ల సుమన్, సప్పిడి లావణ్య రాజు, బాదావత్ రవి నాయక్ మహేశ్వరం, తుక్కుగూడ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంగోతు రాజు నాయక్, జెల్లల లక్ష్మయ్య యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ పడిగల మానస రాజు:**



తంగళ్లపల్లి, జూన్ 20, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడిగల మానస మాట్లాడుతూ, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం ఆఫీసర్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రజిత, తంగళ్ళపల్లి పిహెచ్సి డాక్టర్ స్నేహ, సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, వైద్య సిబ్బంది జ్యోతి, మానస తదితరులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్లలో..** జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల చంద్రంపేట ఉన్నత పాఠశాలలో (అల్బెండజోల్ టాబ్లెట్లు) నూలి పురుగుల నివారణ మాత్రలు చిన్నారులకు వైద్యాధికారిని శ్రావణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ, 1 నుండి 19 సంవత్సరముల పిల్లలు తప్పని సరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. నూలి పురుగుల వల్ల పిల్లల్లో రక్త హీనత, పౌష్టికాహార లోపం, బలహీనత, కడుపు నొప్పి లక్షణాలు ఉంటాయని అన్నారు. అందుకే ప్రతి ఒక్క చిన్నారి అల్బెండజోల్ మాత్రలను ఆరు నేలలకు ఒక్క సారి తప్పని సరిగా వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎం అనిత, ఆశ భూలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గమ్మ బోనాలు పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది



వేములవాడ, జూన్ 20,(నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలోని 14 వార్డు న్యూ అర్బన్ కాలనీ లో గోత్రాల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు.వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, తుమ్ మధు, నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, పుల్కం రాజు, అన్నారం శ్రీనివాస్, అంబాటి చందు, అబ్రహం,తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు మాత్రలు పంపిణీ**




వేములవాడ, జూన్ 20,(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర,బాలికల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర,బాలికల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ విప్ స్వయానా పంపిణీ చేశారు.అనంతరం పాఠశాలలను తనిఖీ చేసి తన దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.విద్యార్థులతో కాసేపు మాట్లాడారు ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏటా రెండు సార్లు నిర్వహించాడం జరుగుతుందన్నారు.శరీకకంగా బలంగా ఉన్నప్పుడే మనం చదువులో రాణించగలుగుతామన్నారు.నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులలో నాణ్యమైన విద్యను విద్యాను అందిస్తున్నాం అన్నారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుమన్ మోహన్,ఆర్డీఓ రాజేశ్వర్ , మున్సిపల్ కమిషనర్ అవినాష్,పట్టణ సిఐ వీర ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,ఆయా పాఠశాల ప్రిన్సిపాల్ లు,కౌన్సిలర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఈఓ విద్యాశాఖ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి పిర్యాదు చేసిన ఏబీవీపీ నాయకులు

- **కార్పొరేట్ ప్రవేట్ విద్యసంస్థలకు తొత్తులుగా విద్యాశాఖ అధికారులు:**
- **జిల్లాలో యాధేచ్ఛగా నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ఫీజులు బుక్స్ డ్రెస్ లు అమ్ముతున్న వారి కంటికి కనిపిస్తాలేవా:**
- **మమ్ముళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు ఇంత జరుగుతున్న చర్యలు తీసుకుంటాలేరు వారి కంటికి కనిపిస్తల ఒక**
- **ఎబివిపి నాయకులు:**



రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 20, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్పోరేటు ప్రవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని, అక్రమంగా బుక్స్ డ్రెస్ లు అరికట్టడమ గురించి అలాగే జిల్లాలో యాద్దేచ్ఛగా నడుస్తున్న చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి, అధికారులపైన చర్యలు తీసుకోగలరని ఎబివిపి నాయకులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయాల పైన ఇంత వరకు పట్టించుకుంటాలేరు గతంలో ఈ విషయాలపైన డిఈఓ కి పిర్యాదు చేయడం జరిగింది. మేము స్వయంగా నారాయణ కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్ డ్రెస్ లు అమ్ముతుండగా దొరకపట్టడం జరిగింది, మరి విద్యా శాఖ అధికారి కంటికి కనిపిస్తలేదా ఇలాంటి వి జిల్లాలో అన్ని స్కూల్స్ లో నడుస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకి విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు (యూనిఫామ్ ల), ఇతర మెటీరియల్ ను ఎక్కువ ముత్తానికి విద్యార్థులకు అమ్ముతున్నారు, దాదాపు రూ.1,000 విలువ చేసే ఒకటవ తరగతి పాఠ్యపుస్తకాలను రూ.6 నుండి రూ.8 వేల వరకు హెచ్చించి అమ్ముతున్నారని, ఈ విధంగా చూసుకుంటే విద్య వ్యవస్థను వ్యాపారాన్ని చేస్తూ రూ. లక్షల్లో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారు. విద్యా సంవత్సర ఫీజులను సైత ఇష్టాను సారంగా నిర్ణయించి, అడ్మిషను ఫీజు, సెమిస్టర్ ఫీజు, పరీక్ష ఫీజు, అసైన్మెంటు ఫీజు, స్టేషనరి ఫీజు, బస్ ఫీజు, లేట్ ఫీజు, అబ్సెంట్ ఫీజు అంటూ వివిధ రకాల పేర్లు పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెట్టడమే పనిగా పెట్టుకున్నారని, ఒక ఏడాదికి సంబందించిన పాఠశాల యొక్క ఖర్చులను ఇలాంటి ఫీజులు, పాఠ్యపుస్తకాల అమ్మకం మీదనే పోగు చేసుకుంటున్నారని ఈ సందర్భంగా మీకు తెలియ జేస్తున్నామని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. అలాగే పాఠ్య పుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను అడ్మిషన్ ఫీజు పేరుతో లేకపోతే పాఠశాల సగం ఫీజు ఇప్పుడే చెల్లించాలి అని వేదిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అలాగే 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా ఔనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, డిజి, టాలెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్ద పాఠ్యపుస్తకాలను అమ్మొ వద్దని ఉసిన కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పట్టించుకోవడంలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ ఏబీవీపీ వింగ్ ఎస్ఎఫ్డి విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్ ఎస్ఎఫ్డి జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు ఖేల్ కన్వీనర్ ఎలాగందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**- సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల బెదిరింపులను ఆపాలి**

**- ఐటిడిఏ ముందు ధర్నా ఏపీఓ కి వినతి పత్రం**






భద్రాచలం జూన్ 20 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం:పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల బెదిరింపులను ఆపాలని భద్రాచలం ఐటిడిఏ ముందు ధర్నా ఏపీఓ కి వినతి పత్రం: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎన్నో ఏళ్లుగా పోడు కట్టుకొని జీవిస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై ఫారెస్ట్ దాడులు ఆపాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా చేసి ఏపీవో డేవిడ్ రాజు కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు,జిల్లా సహాయ కార్యదర్శి గౌనీ నాగేశ్వరరావు జిల్లా నాయకులు ఎస్ కె ఉమర్ లు మాట్లాడుతూపోడు కొట్టుకొని వ్యవసాయం చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని ఆపాలని హరితహారం పేరుతో ఉంచుకున్న భూమిని తిరిగి ఇవ్వాలని ఆదివాసి గ్రామాల్లో ఆపాలని వేరే గ్రామపంచాయతీలు వేరే గ్రామాలలో ప్రకృతి వనం పేరుతో తీసుకున్న భూములను తిరిగి ఇవ్వాలని పోడు సాగుదారులపై నాయకుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు తెలిపారు. అడవిలో పై హక్కులున్నా ఆదివాసులకు భూములు ఇచ్చే పరిస్థితిలో లేదని పెట్టుబడి దారులకి కార్పొరేషన్ లకి ఇస్తున్నారని తెలిపారు. భూములే ఆధారంగా బ్రతికే ప్రజలు ఎక్కువ ఉన్నారని అలాంటి వారికి ఇవ్వకుండా ఫారెస్ట్ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ప్రస్తుతం సాగు చేసుకుంటున్న భూములు కూడా ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు.పోడు భూముల పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇంతవరకు పోడు భూముల గురించి పట్టించుకోలేదని ఈ ప్రభుత్వాలు అన్ని పాతసిసాలో కొత్త నీరుల నే పనిచేస్తున్నాయని తెలిపారు తక్షణమే పోడు భూముల సమస్యను పరిష్కరించేటట్టు ఫారెస్ట్ అధికారులు చొరవ చూపాలని వర్క్ కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా డివిజన్ నాయకులు కే సారంగపాణి పాడుగు నరసింహారావు కుంజ కృష్ణ ముసలి సతీష్ ముత్యాల సత్యనారాయణ,గడ్డం లాలయ్య వీరమల్ల ఉమా సోమ వినోద బుర్ర సమ్మక్క నాగమణి అలివేలు చిన్నమ్మాయి భద్రమ్మ మనోజ్ రవి లక్ష్మణ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**




మహేశ్వరం, జూన్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి:సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం పాఠశాల విద్యార్థులకు ఆల్బెం డోజల్ మందులను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తినే ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు. పాఠశాల విద్యార్థులు 20 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు ఆల్బెండోజల్ మాత్రలను వేసుకోవాలని ఆమె తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ సునీత అంధ్యానాయక్, సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో శైలజ రెడ్డి, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, నాయకులు అంబయ్య యాదవ్, బల్కం బాలయ్య, సామెల్ రాజు, వర్కల యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు

**- టిఆర్ఎస్ పార్టీ తుక్కుగూడ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య.**

**- యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు.**

మహేశ్వరం, జూన్ 20 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై బిజెపి నాయకులు లేనిపోని విమర్శలు చేస్తే సహించేది లేదని తుక్కుగూడ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు అన్నారు. గురువారం వారు మున్సిపాలిటీ కేంద్రంలో మాట్లాడుతూ.. ఈనెల 19న తుక్కుగూడ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయవద్దని బిజెపి నాయకులు నిరసన తెలిపిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాని వారు అన్నారు. సబితా ఇంద్రారెడ్డి గతంలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యేగా ఆమె నియోజకవర్గానికి అందిస్తున్న సేవలను గుర్తించాలని వారు అన్నారు. మున్సిపాలిటీలను జి హెచ్ఎంసిలో విలీనం చేయడానికి టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖండిస్తుందని వారు అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 63 కోట్ల రూపాయలతో తుక్కుగూడ పట్టణాన్ని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాధావత్ రవి నాయక్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, రెడ్డి గల్ల సుమన్, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బంటు రమేష్,వెంకట్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రి కోల్పోయిన నిరుపేద బిడ్డకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం

**- 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ జూన్ 20 (నిజం చెపుతాం) చందుర్తి మండలం లింగంపేట్ గ్రామానికి చెందిన కార్ల యమున కి చిన్నప్పుడే తల్లి చనిపోయింది. తండ్రి కూడా రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడు. ఆ అమ్మాయి ప్రభుత్వం హాస్టల్ లో ఉంటూ చదువుకుంటోంది.పై చదువులు చదువుకోవడానికి ఆ అమ్మాయి 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం కోరగా ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి 15,000 రూపాయలు ఈ రోజు ఆ అమ్మాయి కి ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు హింగే శివం,బాయి సుమన్ శర్మ పాల్గొన్నారు.ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్ లో ఎవరికైనా ఏదయినా సహాయం కావాలి అంటే 98ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లపుడు ముందు ఉంటుంది అని తెలిపారు.

## దహన సంస్కారాలకు 8116 రూపాయలు అందజేత

**- 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్**




వేములవాడ, జూన్ 20,(నిజం చెపుతాం)నిన్నటి బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని భగవంతు రావు నగర్ 27 వార్డులో ప్రభుత్వ జూనియర్ కాలేజీ పక్క వీధిలో గత 20 సంవత్సరాల నుండి అద్దెకు ఉంటున్న మహారాష్ట్రకు చెందిన బాబురావు అనే వ్యక్తి ఈరోజు అనారోగ్య కారణంతో మరణించడం జరిగినది వీరిది చాలా పేద కుటుంబం వీరు దాతల సహాయం కోరగా" 98 "ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు స్పందించి వీరికి 8,116 రూపాయలు నగదు అందించినారు ఇందులో భాగంగా ట్రస్ట్ సభ్యులు బాయి సుమన్ శర్మ హింగే శివం పాల్గొన్నారు.ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎవరికైనా ఏదయినా సహాయం కావాలి అంటే 98 ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లపుడు అందుబాటులో ఉంటుంది అని తెలిపారు.

## ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ



వేములవాడ, జూన్ 20,(నిజం చెపుతాం)మై చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటే యశ్వంత్ జయంతి సందర్భంగా వారి మిత్రబృందం అందించిన సహకారంతో గురువారం రోజున సాయంత్రం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు దాదాపు 80 మంది ఇన్ పేషెంట్లకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మధు మహేష్ తో పాటు పాత సంతోష్, పొలాస రాజేందర్, నక్క వేణు గొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని కట్టడి చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 20 ( నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు ఎందుకంటే రాష్ట్ర భవిష్యత్తు కావచ్చు దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయింది విద్యాసంస్థలు మొదలై సుమారుగా 10 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను చలామణి చేస్తున్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదు ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు యాజమాన్యాలు అలాగే ఈరోజు విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదు అలాగే ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారు కాబట్టి ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి ఉద్యానంగా పరిస్థితులలో చక్కదిద్దాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేస్తుంది ప్రైవేట్ పాఠశాలల దోపిడీని విద్యాధికారులు అరికట్టకుంటే ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉంది గత ప్రభుత్వాన్ని ఏ రకంగానైతే చెప్పినట్టుగా కట్టే దింపుదామని చెప్పాము అదే రకంగా ఈ ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్పే దిశగా ఏబీవీపీ ఉద్యమ కార్యచరణ ఉంటుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి చరణ్ స్టేట్ ఎగ్జిట్ నెంబర్ ఇంతియాజ్ నగర ఉపాధ్యక్షులు వివేకానంద ,వెంకటేష్ పాల్గొన్నరు

## కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన సదస్సు



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 20 (నిజం చెపుతాం) జులై ఒకటి నుండి కొత్త చట్టాలు అమలు అవుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు డి సి ఆర్ బి డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డి సి ఆర్ బి డి ఎస్ పి మహేష్, సిఐ శివశంకర్ లు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్త చట్టాలపై ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం-2023 ఈ నూతన చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమని, నూతన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి, నేరస్తులకు శిక్షలు వేయించగలమని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సోమ నర్సయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

**- వెంకటట్ రెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాలలో పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్.**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్) జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ ప్రాథమిక పాఠశాల, గాంధీ గిరిజన బస్తి కమ్యూనిటీ హాల్లో పిల్లలకు మాత్రలు వేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలకోసం ఆల్బెండజోల్ టాబైట్ వేయించండి , పిల్లలకు నులిపురుగులు రాకుండా సులభంగా నివారించండి అన్నారు 1-19 సం.ల వయస్సు ఉన్న పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్ ను కళాశాలలు, పాఠశాలలు ఆంగన్ వాడీ కేంద్రాల వద్ద ఉచితంగా ఇవ్వబడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, ప్రదానోపాధ్యులు సత్యారెడ్డి,సిస్టర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్ స్వాతి ,ఆశా, బిజెపి సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, జిల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి పట్టణంలో స్థానిక సమస్యల పరిష్కారం గురించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

**- వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము ఆధ్వర్యంలో**





వనపర్తి బ్యూరో 20 జూన్ నిజం న్యూస్ :1. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు కావస్తున్నా 6 గ్యారంటీలు అని చెప్పి పదవిలోకి వచ్చి ఎలాంటి గ్యారంటీలు అమలు చేయడంలేదు. తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెల లోపల రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇస్తామమని రేషన్ కార్డు ఇవ్వలేదు మహిళలకు ఉచిత ప్రయాణం అని చెప్పి బస్సుల సంఖ్య తగ్గించి మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు.వనపర్తి ఆర్టీసి బస్టాండ్లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడా లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కనీస సౌకర్యాలు మెరుగుపర్చాలి. నూతన మరుగుదొడ్లు నిర్మించాలి. మరియు బస్టాండ్లో గల షాపుల అద్దెలలో అక్రమాలు జరుగుతున్నందున విచారణ జరిపి సంబంధితలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 2. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నూతన రేషన్కార్డులు జారీ చేస్తామని హామి ఇచ్చారు. కానీ నేటివరకు ఇవ్వడంలేదు. వెంటనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలి. 3. వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ భవనం మరమ్మత్తుల నిమిత్తం గత ప్రభుత్వ హాయంలో నిధులు మంజూరు అయినందున అట్టి మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలి. 4. వనపర్తి పట్టణానికి సమీపంలో వున్న తిరుమలయ్య గుట్టపై గల తిరుమలస్వామి దేవాలయాన్ని అభివృద్ధి పరిచితే పర్యాటక కేంద్రంగా మార్చితే దీనితో చాలా మందికి జీవనోపాధితో పాటు పట్టణ ప్రజలకు ఆహ్లాదవాతావరణం అందించినట్లవుతుంది. 5. ప్రధానమంత్రి (పి.యం. విశ్వకర్మ) చేతివృత్తుల వారికి ఋణాలు మంజూరుకై ఇదివరకే దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులకు ఎన్నికలు వచ్చినందున నిలిచిపోయిన ఋణాల మంజూరును వెంటనే మంజూరు చేయాలి. 6. వనపర్తి పట్టణంలో డ్రైనేజీల మున్సిపాలిటి నిర్వహణ సరిగ్గా లేక చిన్న చిన్న వర్షాలకే డ్రైనేజీలు పొంగి పొర్లుతూ రోడ్లపై, వీధులలోకి వచ్చి మురుగువాసన వస్తు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వెంటనే డ్రైనేజీలను సరిచేయాలి. 7. వనపర్తి పట్టణంలో ట్రాఫిక్ పెరిగిపోయి కొత్తబస్తాండ్, పొట్టిశ్రీరాములు విగ్రహం దగ్గర తరుచు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున అక్కడ ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. మరియు పట్టణంలో కొంత మంది యువకులు పెద్ద సౌండ్తో సైలెన్సర్స్ పెట్టుకుని త్రిబుల్ రైడింగ్తో పట్టణ ప్రధాన రోడ్లపై వేగంగా తిరుగుతున్నందున ట్రాఫిక్ పోలీసులు వెంటనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. 8. పట్టణంలో పాతబస్టాండ్ సమీపంలో లక్షల రూపాయలు పోసి నిర్మించిన ఎన్.టి.ఆర్. లలిత కళాతోరణం ప్రక్కనే కనకదుర్గ వైన్స్ వున్నందున నిరుపయోగంగా వున్నది. అట్టి వైన్సు అక్కడినుండి మరోచోటకు తరలించి కళాతోరణం వినియోగంలోకి తేవాలి. 9. పట్టణంలో రోడ్లపై, మురికికాలువపై బిర్యాని సెంటర్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లు పెట్టి అపరిశుభ్రకరమైన ఆహారపదార్థాలను విక్రయిస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి బిజెపి మాజీ వైస్ చైర్మన్ బాసెట్టి శ్రీను వాసులు మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు వనపర్తి జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా రాష్ట్ర మహిళా మోర్చా బిజెపి మాజీ కౌన్సిలర్ జ్యోతి పద్మ లక్ష్మి వనపర్తి బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేంద్ర సాగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ రవి శివ గోవిందు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారుకావున పై తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పట్టణ బి.జె.పి. డిమాండ్ చేస్తున్నది.

## పర్వాత పూర్ మండలం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను అందించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**- ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి.**
**- పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ.**
**- మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్)ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో పాటు నగర పాలక సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి కిచెన్ షెడ్,ప్రహరీ గోడ, చిల్డ్రన్స్ ప్లే ఏరియా,మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, కొల్తూరి మహేష్, బచ్చ రాజు,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి,కో ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్,జావీద్ ఖాన్,యాసారం మహేష్, శ్రీనివాస్,కిరణ్ కుమార్, వెంకన్న, జోగి రెడ్డి, శంకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సుప్రభాత టౌన్షిప్,దివ్య నగర్ కాలనీలకు మంచినీరు అందించడమే లక్ష్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచవాని సింగారం గ్రామం సుప్రభాత టౌన్షిప్ ఫేస్ 1,2,3,దివ్య నగర్ కాలనీలలో తాగునీరు అందించాలని హెచ్ఎండబ్ల్యూఎస్ ఎండి సుదర్శన్ రెడ్డి కి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వినతి పత్రం అందజేసిన సందర్భంగా గురువారం సుప్రభాత టౌన్షిప్ దివ్య నగర్ కాలనీలను హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి పర్యటించారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి కాలనీకి మంచినీరు అందించడమే లక్ష్యం అనీ కాలనీ ప్రజలకు ఇబ్బందిగా కలవకుండా భగీరథ నీళ్ళని అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తం వెంకటరెడ్డి, గొంగల్ల బాలేష్, జలమండలి అధికారి ప్రభాకర్ రెడ్డి, బాస్వ రాజు గౌడ్, స్నేహ, శంకర్ ముదిరాజ్, దినేష్, బాలు యాదవ్, గుండె నరేష్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## గ్రేటర్ శివారులో పట్టపగలు రెచ్చిపోయిన దొంగలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్) మేడ్చల్ జిల్లా గ్రేటర్ శివారులో దొంగలు పంజా విసురుతున్నారు. పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. తాజాగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు అనుకుని ఉన్న శ్రీ జగదంబా జ్యూవెలరీ షాపులో పట్ట పగలు దొంగలు హోల్ చల్ చేశారు. తల్వార్ తో దాడికి తెగబడ్డారు. షాపు యజమానిని గాయపరిచి బీభత్సం సృష్టించారు. ముసుగు, హెల్మెట్ ధరించిన ఇద్దరు అగంతకులు షాపు లోపలికి వచ్చి యజమాని శేషారాంను కత్తితో పొడిచారు. యజమానికి గాయాలు కావడంతో అతనిని హుటా హుటిన అసుపత్రికి తరలించారు. షాపులో ఉన్న యజమాని కుమారుడు సురేష్, యజమానితో కలిసి దుండగులను అడ్డుకుంటూ పెద్దగా అడవడంతో దుండగులు వచ్చిన బైకుపై పారిపోయారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ కు అనుకుని ఉన్న షాపులోనే చోరీకి యత్నించి, యజమానిని గాయపరచడం స్థానికంగా ప్రజల్లో ఒకింత భయాందోళన కలిగిస్తుంది. పట్టపగలు పోలీస్ స్టేషన్ వద్ద సీన్ ఇలా ఉంటే ఇక మిగతా ప్రాంతాల్లో భద్రత ఎట్లా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## వరి ధాన్యం ధర పెంపు ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు

**-14 రకాల పంటలకు మద్దతు ధర పెంపు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్)మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీ అధ్యక్షుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి రైతులకు వరి ధాన్యంపై మద్దతు ధర 2300 తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 65 సంవత్సరాలు పరిపాలనలో 1200 ఉన్న ధరను ప్రధాని నరేంద్ర మోడీ గారు 2300 రూపాయలు పెంచారని తెలియజేశారు. దేశంలోని రైతులకు నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కేంద్రం ప్రభుత్వం కనీస మద్దతు ధరలు పెంచిందన్నారు.వరికి 117 రూపాయలను పెంచిందని మద్దతు ధర పెంపుతో క్వింటాల్ ధాన్యం ధర 2,300 రూపాయలకు చేరింది.వరితో పాటు పత్తి, రాగి, మొక్క జొన్న, జొన్నపంటలకు మద్దతు ధర ( ఎం ఎస్ పి )ని పెంచినట్లు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారని తెలియజేశారు,

## నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- కార్పొరేటర్ బన్నాల**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,(నిజం న్యూస్)జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,చిల్కానగర్ డివిజన్ లో నీ ఎంపీపీఎస్ ప్రభుత్వం పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమానికి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ,ప్రోగ్రాం ఆఫీసర్ గీత ,ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ సౌందర్య లత ముఖ్య అతిథులుగా విచ్చేశారు,కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులి పురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా జరుపుకుంటామని తెలిపారుఈ వ్యాధి వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన, వండిన కలుషితమైన ఆహారం , స్వీట్స్ ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వంటి వివిధ కారణాలవల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందని అన్నారుఅందుకే ప్రతి సంవత్సరం ప్రభుత్వం ద్వారా రెండు దఫాలుగా ఈ నూలి పురుగుల నివారణ కొరకై ఈ టాబ్లెట్లను పిల్లలు తప్పకుండా వేసుకోవాలని అన్నారు,అనంతరం నూలి పురుగుల నివారణకు టాబ్లెట్లను పిల్లలకు అందించారు,ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ భోగా ప్రకాష్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆదినారాయణ, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, మాస శేఖర్ ,బింగి శ్రీనివాస్, హనీఫ్,శైనజ్, సత్యవతి, శారద, శ్యామ్, స్కూల్ టీచర్స్ ,పీహెచ్ సి ఏఎన్ఎంలు ఆశాలు , పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారులి

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ భీమ్ రెడ్డి నగర్ ఐఐసిటి కాలనీలలో అభివృద్ధి పనులను పరిశీలించిన సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20,( నిజం న్యూస్) గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో భీంరెడ్డి నగర్ ఐఐసిటి వివిధ కాలనీ రోడ్ మరమ్మతులను పరిశీలిస్తున్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5%ష్ట్ర% డివిజన్ కార్పొరేటర్ గౌరవ శ్రీ సింగిరెడ్డి పద్మారెడ్డి గారు.ఈ సందర్భంగా పద్మారెడ్డి గారు వర్షాకాలం కారణంగా త్వరతగతిన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ గారు, కరుణాకర్ , రాములు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## అంబులెన్సు లో సాధారణ ప్రసవం చేసిన 108 ఈ ఎం టి కవిత



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 20(నిజం న్యూస్ ) గంగారం మండలం మడగూడ ప్రాంతనికి చెందిన యమున 25 సం. యమున పురిటి నొప్పులతో బాధపడుతూ 108 కి సమాచారం అందించగా అక్కడికి తక్షణమే స్పందించి చేరుకొన్న 108 సిబ్బంది. యమున ను అంబులెన్సు ఎక్కించి తరలిస్తున్న తరుణం లో యమున కు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈ ఎం టి కవిత అంబులెన్సు లో నే ప్రసవం చేసారు. యమున పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. వారిని దగ్గర లో ఉన్న ఆస్పత్రికి తరలించడం జరిగింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో సాధారణ ప్రసవం చేసిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కవిత ను పైలట్ ఫక్రుద్దిన్ ను కుటుంబ సభ్యులు, మరియు మహబూబాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ , ఈ ఎం ఈ వారిని అభినందించడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం



చెన్నరావుపేట్ రిపోర్టర్ జూన్20(నిజం న్యూస్ ) మండల స్పెషల్ ఆఫీసర్డాక్టర్ ఎం.బాలకృష్ణ. ఈరోజు చెన్నారావుపేట మండలం లోని ఎంపీడీఓ ఆఫీస్ కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మండల అధికారులతో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్. ఎం.బాలకృష్ణ సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలం లోని అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మండల అధికారులకు తెలిపారు.పనులు పూర్తి అయిన పాఠశాలలో ఎం.బి.రికార్డ్స్ లను పూర్తి చేయాలని తెలిపారు. పాఠశాలలో త్రాగునీటి వసతి,టాయిలెట్స్,తరగతి గదులు రిపేర్,కిచెన్ షెడ్ తదితర పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని తెలిపారు. అలాగే వర్క్ చేసిన వాటికి మాత్రమే బిల్లులు అందజేసి ఎం.బి.రికార్డ్స్ ను త్వరగా పూర్తి చేసి అందజేయాలని తెలిపారు.పనులు పూర్తి అయిన పాఠశాలలను మండల స్క్వాట్ ని ఆఫీసర్స్ పనులను,నాణ్యత ను పూర్తిగా పరిశీలించడం జరుగుతుంది. అని స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.గోవిందరావు , మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ , ఈఓపిఆర్డీ ఆఫీస్ సూపర్డెంట్ దయాకర్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ , ఏఈ నరేష్ ఐసీడీఎస్ అధికారులు రాధ,మంజుల మరియు ఏ.ఈ.ఓ.లు స్మితా, వినయ్ ,రఘుపతిరెడ్డి అలాగే ఎం.ఆర్.సి.సిబ్బంది అశోక్,స్వప్న,సీఆర్పీ లు సంపత్,బాలు,శిల్ప,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం 48000/-అందించిన తోటి మిత్రులు



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జూన్ 20(నిజం న్యూస్ )మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా తోటి మిత్రులు 48000/-రూపాయలు అందించారు.వరంగల్ పోచమ్మ మైదాన్ కి చెందిన కందుల క్రాంతి ఇటీవల గుండె పోటు తో మరణించగా ఎస్ ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ అనంత సాగర్ 2007 -11 బ్యాచ్ బిటెక్ మిత్రులు రూపాయలు 48000/-క్రాంతి తల్లి తండ్రుల కి అందించి క్రాంతి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు..అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో క్రాంతి మిత్రులు ఉమాశంకర్,పులిశెరు రాజేందర్,చింపన నరేష్,రాజేష్,సంతోష్,రిజవన్,రంజిత్,రాకేష్,సదానందం,గణేష్,బండి రమేష్ లు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ జీ-వన్ జీఎం ఆఫీసులో సమావేశం



రామగుండం జూన్ 20, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియా, అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రామగుండం ఏరియా- 1జిఎం కార్యాలయ%శీ% లో, సమావేశ హాలయందు కిరణ్ బాబు పర్సనల్ మేనేజర్ ఏరియా, సేవాకో ఆర్డినేటింగ్ ఆఫీసర్ , పలువురు యోగా శిక్షకుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ బాబు పర్సనల్ మేనేజర్ యోగా శిక్షకులతో తెలియజేస్తూ... ఆర్జీ-1లోని అన్ని గనులు డిపార్ట్మెంటులతో... ఉదయం సామూహిక యోగ ఆసనాలు నిర్వహించాలని, అలాగే అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించి ఉదయం ఫస్ట్ షిఫ్ట్, సమయంలో.. ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పించి, అందుకు అనుకూలంగా ప్రతి ఒక్కరూ.... నిత్యజీవితంలో ఒక్క గంట సమయం కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు రఘు సింగ్, బాపూజీ, బాలయ్య, లక్ష్మీనారాయణ, లత సుజాత ,అన్నపూర్ణ పలువురు పాల్గొన్నారు.

## మంగపేట మండలం లో అమరవీరుల స్తూపం పునః నిర్మిస్తాము

**- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



మంగపేట,జూన్ 20 (నిజం న్యూస్) మండలం గంపోనీగూడెం క్రాస్ రోడ్డు వద్ద గతంలో ఇక్కడ తెలంగాణ అమరవీరుల స్తూపం ఉండేది, గతంలో ఓ లారీ తగిలి స్తూపం కూలిపోయింది ఈ స్థలం ఇన్నిరోజులు ఖాళీగా ఉండడం వలన మహా నటుడు,మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకులు, నందమూరి తారక రామారావు విగ్రహం ఆ ప్రదేశంలో ఏర్పాటు చేయడానికి ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేశారు.ఆ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఈరోజు ఆ స్థలాన్ని పరిశీలించి వారు మాట్లాడుతూ గతంలో ఆ ప్రదేశంలో తెలంగాణ అమరుల స్తూపం ఉండేది అన్నారు. ఆ ప్రదేశంలో తెలంగాణ అమరవీరుల స్తూపం ఉండేదని లారీ తగిలిన ఘటనలో ఆ స్తూపం కూలిపోయిందని తెలిపారు.అదేవిధంగా ఎన్టీఆర్ అభిమానులతో మాట్లాడితే వాళ్ళు కూడా సానుకూలంగా స్పందించి, వారు కూడా తెలంగాణ అమరవీరుల స్తూపకీ పూర్తిగా సహకరిస్తామని అన్నారు.అనివార్య కారణాలవల్ల స్థూపం నిర్మించలేదన్నారు.ఎప్పటికైనా ఆ ప్రదేశంలో అమరుల స్తూపం నిర్మించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ విగ్రహ స్థాపనకు తాము పూర్తిగా సహకరిస్తామని అయితే ఆ విగ్రహ ప్రతిష్టాపన మరో కూడలిలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆ మహనీయుడి ఎన్టీఆర్ విగ్రహానికి తను పూర్తిగా సహకరిస్తానని తన వంతు సహాయం అందజేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ , కూర్బన్ అలీ, కర్రీ శ్యాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు,మల్లూరు దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,మండలం నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, మాలికంఠ శంకర్,వాసుదేవ మూర్తి చల్లగురుగుల తిరుపతి, బాలకృష్ణ, గాదె శ్రీనివాస్ చారి,సుధాకర్ దంతనపల్లి నరేందర్, అఫ్జల్,యర్రంశెట్టి రామకృష్ణ, రఘు , మూగల రమేష్,మంచాల నాగేందర్ , మంగపేట, కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు, నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, కాటూరి సుగుణ, పార్వతి, యూత్ అధ్యక్షులు, నాయకులు,గుమ్మలా వీరాస్వామి, సుంకోజు ప్రశాంత్, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మూగల రాము,పూజారి సతీష్, బియ్యని శ్రీను, కేక్కం జగదీష్, వివిధ హెూదాలో ఉన్న పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాలుగోన్నారు ,

## నులి పురుగులను నిర్మూలిద్దాం... పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డాక్టర్ అప్పయ్య.**





ఏటూరునాగారం(బండారుపల్లి)జూన్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:జాతీయ నులిపురుగుల దినోత్సవంను పురస్కరించుకొని ములుగు మండలంలోని బండారుపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా 19 సంవత్సరాల లోపు వయసుకలిగినవిద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగింది.ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం పై నులిపురుగుల యొక్క ప్రభావం రక్తహీనత, పోషకాల లోపం,ఆకలి మందగించడం, బలహీనత మరియు ఆందోళన కడుపునొప్పి, వికారము, వాంతులు, విరేచనాలు బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఏర్పడతాయని,వీటిని నివారించాలంటే పిల్లలందరూ ఆల్బెండజోన్ టాబ్లెట్లు వేసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ మాట్లాడుతూ, జిల్లాలో 611 అంగన్వాడి సెంటర్లలో 13,349 మంది లబ్ధిదారులు ఉన్నారని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్లలో 73,544 మంది లబ్ధిదారులు ఉన్నారని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు.. నులిపురుగుల నివారణకు ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాలయాలో ఉపాధ్యాయులు అంగన్వాడీ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బంది అందరూ సహకరించాలని కోరారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గుతుందని ,పోషకాహార లోపంతో వచ్చే అనీమియా లాంటి వ్యాధులు ఏర్పడతాయని,ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, రాష్ట్రీయ బాల స్వస్థకార్యక్రమంవైద్యాధికారులు మల్లికార్జున్ ,శ్రీలత ,కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య,మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్, దుర్గారావు, భాస్కర్, సంపత్రావు, డిపిఎమ్ఓ సాంబయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మోడల్ స్కూల్ లోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- నాణ్యత ప్రమాణాలు పాటించాలి.**



ఏటూరునాగారం(మంగపేట)జూన్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గోదావరి కరకట్ట నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.గురువారం మంగపేట మండల కేంద్రంలోని గోదావరి నది కరకట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. కరకట్ట నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 64 కోట్ల రూపాయల నిధులతో 2.5 కిలోమీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం పూర్తి అయితే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామలు సురక్షితంగా ఉంటాయని, కరకట్ట నిర్మాణంలో ఉపయోగించే ముడి సరుకు నాణ్యతను అధికారులు పరిశీలించాలని కాంట్రాక్టర్లు , అధికారు లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తహసిల్దార్ వీరస్వామి ఇరిగేషన్ డి ఈ రవికుమార్ , ఏఈ వలి మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్వార్టర్స్ ఆక్రమణ కాకుండా వెబ్ పోర్టల్ ఏర్పాటు



రామగుండం జూన్ 20, (నిజం చెపుతాం) తెలుగు దినపత్రిక ప్రతినిధి పెద్దపల్లి జిల్లా: రామగుండం ఏరియా లోని, గురువారం రోజున రామగుండం జిఎం కార్యాలయం నందు క్వార్టర్లు లకు సంబంధించి ప్రస్తుతం అన్ని కార్యకలాపాలు క్యూ, ఐ ,ఎస్, వెబ్ పోర్టల్ (క్వాటర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) నుండి,( సాప్) ద్వారా మాత్రమే అన్ని వివరాలు పొందు పరచవలనని ఇందుకు సంబంధించిన కార్పొరేట్ నుండి దృశ్య మాధ్యమ ద్వారా సమీక్ష నిర్వహించడం జరిగింది. దీని ద్వారా క్వార్ట్ ర్ వెరిఫికేషన్, క్వార్టర్ అలాట్ మెంట్ , క్వార్టర్ కు సంబంధించిన అన్ని వివరాలు, సాప్ లో నమోదు చేయడం వలన వివరాలను సులువుగా.. మరియు కచ్చితంగా... భద్రపరచవచ్చు. అది కాకుండా కంపనీ క్వార్ట్ ర్లను ఎవ్వరు కూడా అక్రమంగా.. ఆక్రమణ కాకుండా చేయకుండా నిలిపివేయవచ్చు, అని వెల్ఫర్ ఏ జీ ఎం శ్రీనివాస్ కార్పొరేటర్ ఏరియా అధికారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో... పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, ఎస్ ఈ, సివిల్ ప్రసాద్, ఎస్టేట్ అధికారి బాలసుబ్రమణ్యం, ఏరియా అధికారి వర్క్ షాప్, జితేందర్ సింగ్, సీనియర్, పిఓ హనుమంతరావు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**- మిషన్ భగీరథ మొబైల్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ.**

**- పొరపాట్లు జరగకుండా సర్వే పూర్తి చేయాలి.**



ఏటూరునాగారం(వెంకటాపురం)జూన్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వెంకటాపురం మండల కేంద్రంలో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ సర్వేయర్ తో మాట్లాడుతూ వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, సర్వే సమయంలో ఇబ్బందులు ఎదురైతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాలలో నిరంతరం నూతన గృహాలు ఏర్పడుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం మిషిన్ భగీరథ సర్వేను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.మిషన్ భగీరథ నల్లాల పనితీరు , నల్లల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా, కలుషితమైన నీరు వస్తుందా, కుటుంబ సభ్యులకు సరిపడా నీరు వస్తున్నాయా లేదా అనే అంశాలను స్థానికగ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన తహసిల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కురవి జర్నలిస్టులు




కురవి,నిజంచెపుతాం,జూన్,20: కురవి మండల సీనియర్ జర్నలిస్ట్ టీయూబ్ల్యూజే (ఐజేయు) సంఘం యూనియన్ మండల ఉపాధ్యక్షులు అంగడి నరసయ్య కూతురు చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి ప్రణవి శ్రీ,కుమారుడు హర్షశ్రీ ల హెూం ఫంక్షన్ హాల్ లోని నూతన వస్త్రం కలరణ వేడుకలలో కురవి జర్నలిస్టు గండమాల రోశయ్య,పిడమర్తి ఉపేందర్,అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖ అధ్యక్షులు కలగూర నాగరాజు,గాజుల రామకృష్ణ,జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బూర్గుల ఉపేందర్ పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించినారు.

## వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**- కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను పరిశీలన.**







ఏటూరునాగారం(వెంకటాపురం)జూన్20 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వచ్చే మూడు నెలలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ వెంకటాపురం మండల కేంద్రం లోని కంకలవాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కంకల వాగు, బండ్ల వాగు, పాలెం ప్రాజెక్ట్ పరిశీలించి వరద ప్రవాహ ఉధృతి నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలను స్థానిక మండల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు ఉప్పొంగి రహదారులపై రాకపోకలకు ఆటంకం ఏర్పడితే పడవలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీల వివరాలు ముందుగానే సేకరించి డెలివరి సమయానికి ఆస్పత్రులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉండే గ్రామస్తులను వెంటనే దగ్గర్లో ఉండే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని సూచించారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం, జంతు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.గోదావరి నది వరద సమయం లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ప్రవహించే వాగులను నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, స్థానికులు, వ్యాపారస్తులు వాగులను కలుషితం చేయకుండా చూడాలని మండల అధికారులు తరుచూ పర్యవేక్షణ చేయాలని గ్రామ పంచాయితీ సిబ్బందిచే పరిశుద్ధ పనులు ప్రతి రోజు చేయించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ప్రత్యేక అధికారిని స్వర్ణ లత లేనిన, తహసిల్దార్ వరప్రసాద్ , ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎం పి ఓ హనుమంతరావు, మిషన్ భగీరథ డి ఈ వెంకట సతీష్, ఏ ఈ శ్రీనివాస్ రావు , వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

